ఈనాటి
# తెలుగోడు
RNI-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 4 | బుధవారం 1 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati

## వచ్చే జనవరిలో క్వాంటం ప్రారంభం



సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం..

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని సిఎం ఆహ్వానం...

వివరాలు 2లో

బాబు సూపర్ 6

# ప్రాచుర్యం జరగాలి

సూపర్ సిక్స్‌ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చేసిన పనులు చెప్పకుంటేనే తెలిసేది

ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరగాలి

విద్యుత్ చార్జీలు తగ్గించాం....

టెలీ కాన్ఫరెన్స్‌లో సిఎం దిశానిర్దేశం..

**అమరావతి, సెప్టెంబర్ 30 :** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ



మిగతా 2లో

## కరూర్ ఘటన కలచి వేసింది



2 లో

నాపై కోపం వుంటే చర్యలు తీసుకోండి...

టివికె నేత విజయ్ వీడియో సందేశం......

## రాయలసీమకు తీవ్ర నష్టం

ఆల్మట్టి ఎత్తు పెంచే దిశగా కర్నాటక ప్రభుత్వం

రాయలసీమకు తాగు, సాగునీరు దొరకదు...

రాష్ట్ర ప్రయోజనాలు పట్టని సిఎం చంద్రబాబు

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి



మిగతా 2లో

**తాడేపల్లి, సెప్టెంబర్ 30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు సీఎం చంద్రబాబుకు పట్టవని, ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా నోరు మెదకపోవడమే ఇందుకు నిదర్శమన్నారు వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీ సతీష్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...

## దక్షిణ కొరియాలో మంత్రులు

విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

కియా ప్రతినిధులతో మంత్రుల బృందం భేటీ

**అమరావతి,సెప్టెంబర్ 30 :** విశాఖ సిఐఐ సదస్సుకు హాజరుకావాలని దక్షిణ కొరియా లో మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన రెడ్డిలు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కొరియాలో మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు, దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీ ఈడీబీ అధికారులను కలిశారు. విశాఖలో నవం బర్‌లో జరిగే పెట్టుబడిదారుల సదస్సుకు రావాలని ఆహ్వానించారు.



మిగతా 2లో



## భారత్‌కు వెన్నెముకగా నిల్చిన తిలక్

నిలకడగా రాణించి భారత్‌ని గెలిపించిన తిలక్‌వర్మ

ప్రశంసలతో ముంచెత్తుతున్న భారత ప్రజలు

తెలుగోడు ... ప్రతినిధి

భారత్ తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ మీద ఫైనల్లో విజయంతో ఆసియా కప్ 2025 ట్రోఫీని సాధించింది. అయితే పహల్గాం ఉగ్రదాడి, పాక్ బోర్డు చర్యల ఫలితంగా పాకిస్తాన్ మంత్రి, ఏసీసీ అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా తీసుకోవాల్సి రావడంతో ఆసియా కప్ ట్రోఫీని భారత ఆటగాళ్లు నిరాకరించడం తెలిసిందే. అయితే ఫైనల్లో ఛేజింగ్ లో భారత్ తడబాటుకు లోను కాగా, కీలక సమయంలో బ్యాటింగ్‌కు వెన్నెముకగా మారిన ప్లేయర్ తెలుగు తేజం తిలక్ వర్మ. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 147 పరుగులకు పరిమితం కాగా, ఛేజింగ్‌లో ఈసారి అభిషేక్ శర్మ త్వరగా ఔటయ్యాడు. ఆ వెంటనే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వికెట్ చేజార్చుకోవడం, మరో కీలక ఆటగాడు శుభ్‌మన్ గిల్ సైతం ఔటయ్యాడు. దాంతో కేవలం 20 పరుగులకే భారత్ టపార్డర్ 3 కీలక వికెట్లు కోల్పోయింది. మరోవైపు గాయంతో కీలక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా సైతం జట్టులో లేడు. మ్యాచ్ ఏమవుతుందా అని భారత అభిమానుల్లో, జట్టులోనూ కంగారు మొదలైంది. కానీ తీవ్రమైన ఒత్తిడిలో నిలబడి ఛేజింగ్‌ను పూర్తి చేశాడు తిలక్ శర్మ. 22 ఏళ్ల యువకుడు ఆసియా కప్ లాంటి ఫైనల్ మ్యాచులో ఒత్తిడిని జయించి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. అసలే ప్రత్యర్థి పాకిస్తాన్ కావడంతో జాగ్రత్తగా ఆడిన తిలక్ చివర్లో వేగం పెంచి షాట్స్ ఆడాడు. శివం దుబేతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంతో రికార్డు స్థాయిలో 9వ సారి ఆసియా కప్ విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్ మ్యాచ్ సూపర్ స్టార్ తిలక్ వర్మ గురించి ఆసక్తికర విషయాలు ఇక్కడ అందిస్తున్నాం. తిలక్ వర్మ పూర్తి పేరు నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ. తిలక్ 2002 నవంబర్ 8న హైదరాబాద్‌లో జన్మించాడు. నాన్నది మేడ్చల్, కాగా అమ్మది భీమవరం అని ఓసారి తెలిపాడు. పేరుతో ఠాకూర్ అని చూసి వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చామని కొందరు అనుకోవచ్చు. కానీ తాత ముత్తాతల నుంచి కూడా తరతరలా

మిగతా 2లో

## ఎయిర్‌బస్ గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఏపీ

ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు..

ఎయిర్‌బస్ బోర్డు సమావేశంలో మంత్రి నారాలోకేష్...

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఏపీ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ



మిగతా 2లో

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హెూల్‌స్టర్డ్ ఫర్నీచర్‌పై 25శాతం

కలప ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

**వాషింగ్టన్,సెప్టెంబర్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్



మిగతా 2లో

తెలుగోడు

## సూపర్ 6 పై ప్రాచుర్యం జరగాలి

(మొదటి పేజి (తరువాయి)

పాలనకు.. అసమర్ధ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్ధ పాలనకు.. అసమర్ధ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఎయిర్‌బస్ గోల్డ్ స్టాండర్డ్..



(మొదటి పేజి (తరువాయి)

అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గోల్డ్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఎయిర్ బస్ సంస్థ బోర్డు సమావేశానికి హాజరయ్యారు. మేకిన్ ఇండియా కార్యాచరణలో భాగంగా ఎయిర్ బస్ సంస్థ తొలిసారిగా తన బోర్డు సమావేశాన్ని ఢిల్లీలో నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి హాజరైన నారా లోకేశ్ ఏపీకి రావాలంటూ ఎయిర్ బస్ ప్రతినిధులను ఆహ్వానించారు. ఏపీలో ప్రపంచస్థాయి ఏరోస్పేస్ తయారీ కేంద్రం ఏర్పాటుకు లోకేశ్ ఈ సందర్భంగా ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఉందని వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ బస్‌కు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ప్రోగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. మల్టిపుల్ ఏరోస్పేస్ కారిడార్, ఎయిర్‌పోర్టులు, పోర్టులతో అనుసంధానంపై వివరించారు. వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండోతో అన్నీ అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఎయిర్‌బస్‌కు గ్లోబల్ స్టాండర్డ్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కొరియాలో మంత్రులు

(మొదటి పేజి (తరువాయి)



సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో సమావేశమైన మంత్రులు, ఉన్నతాధికారులు.. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, కెమికల్స్, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్‌ను ఏపీకి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కియా కార్ల పరిశ్రమ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి..ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, కియా యూనిట్‌ల విస్తరణపై చర్చించారు. ఏపీలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న అవకాశాలను కియా ప్రతినిధులకు మంత్రులు వివరించారు.

## వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

(మొదటి పేజి (తరువాయి)

పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

## రాయలసీమకు తీవ్ర నష్టం... ఆల్మట్టి ఎత్తు పెంచే దిశగా కర్నాటక

(మొదటి పేజి (తరువాయి)

'ఆల్మట్టి ఎత్తు పెరిగితే రాష్ట్రం ఎడారి కావడం ఖాయమన్నారు. 'సాగునీరు, తాగునీరు దొరకని పరిస్థితి వస్తుంది. రాయసీమలో మరింత దుర్భిక్షం పెరుగుతుంది. -కర్ణాటక పనులకు సిద్ధం అవుతున్నా పట్టించుకోవడం లేదు. పొద్దుట లేచిన దగ్గర నుంచి ప్రచార ఆర్భాటాలే. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవాలి.రాష్ట్రానికి ఆల్మట్టి శాపం చంద్రబాబు అసమర్థత ఫలితమే. చంద్రబాబు వల్ల రాష్ట్రానికి తీరని విఘాతం. ఈ ప్రధాన సమస్యల నుంచి పక్కదోవ పట్టించడానికే డైవర్షన్ పాలిటిక్స్. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో వ్యక్తిత్వ హననాలకు ఆద్యుడు చంద్రబాబే. అసెంబ్లీలో బాలకృష్ణ చిరంజీవి ఎపిసోడ్కు స్ఫూర్తి చంద్రబాబే. తప్పు జరిగిందని భావిస్తే బాలకృష్ణ ఎందుకు క్షమాపణ చెప్పలేదు. లోకేష్ దీనిపై ఎందుకు స్పందించడం లేదు. బాలకృష్ణది తప్పులేదంటూ ఎల్లో మీడియా ప్రసారాల వెనుక లోకేష్ లేరా?, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వదిలేసింది. అన్నీ వర్గాల ప్రజల్లో అశాంతి నెలకొంది. సాసనసభలో జగన్ను తిట్టడం కోసం తప్ప ప్రజా ప్రయోజనాలపై చర్చ లేదు' అని మండిపడ్డారు.ఢిల్లీ పర్యటనల వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమిటి?కర్ణాటకలో ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా పట్టించుకోవటం లేదు. దీనివల్ల 100 టీఎంసీల కృష్ణా జలాలు నష్టపోవాల్సి వస్తున్నా చీమ కుట్టినట్లైనా లేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ లకు నీళ్ళు ఆగిపోయే పరిస్థితి వస్తుందని తెలిసినా ప్రభుత్వం ఆలోచన చేయటం లేదు.. రైతులకు గిట్టుబాటు ధరలు లేక రోడ్లపైనే పారబోస్తున్నారు. దుర్గమ్మ దగ్గర నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్ అన్నారు.. ఏమైంది. మీ ఢిల్లీ పర్యటనల వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమిటి?, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసెంబ్లీలో చర్చ జరిపారా?, అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలు తప్ప ఇంకా ఏమైనా ఉన్నాయా?, కోడెల ఆత్మహత్యపై నిందారోపణలు చేస్తున్నారు.. ఫర్నిచర్ విషయంలో ఆరోపణల వల్లే మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు అని అబద్ధాలు చెప్తున్నారు. కోడెల ఆత్మహత్యకు కారణాలు అందరికీ తెలుసు..మాజీ సీఎం క్యాంప్ ఆఫీస్ లో ఉన్న ఫర్నిచర్ హ్యాండ్ ఓవర్ చేసుకోకపోవటంతో మేం కోర్టుకు వెళ్ళాం. అసెంబ్లీ ప్రసారాలు కూడా ఎవరూ వీక్షించటం లేదు. అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన చౌకబారు ఆరోపణలపై చర్యలు ఎందుకు తీసుకోలేదు?, బాలకృష్ణ వ్యాఖ్యలు మీ పార్టీ అంతర్ముఖాన్ని చూపిస్తున్నాయి. సోషల్ మీడియా యాక్టివిస్ట్ లపై అన్యాయంగా కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు.



అధికార దుర్వినియోగానికి పాల్పడితే రాబోయే రోజుల్లో ప్రజా వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది..అధికారం వచ్చే వరకూ మాత్రమే చిరంజీవి దేవుడులిక్కర్ కేసులో బెయిల్ మంజూరు చేసే సమయంలో కోర్టు చేసిన వ్యాఖ్యలు మీకు చెంపపెట్టు. ప్రాజెక్టులపై ఆచరణ సాధ్యం కాని మాటలు చెబుతున్నారు. అధికారం వచ్చే వరకు కాపు కమ్యూనిటీ కోసం చిరంజీవి దేవుడు. ఇప్పుడు బాలకృష్ణ మాటలకు భయపడి పవన్ ఇంటికి వెళ్లారు చంద్రబాబు. మీరు అధికారంలోకి వచ్చారంటే అది పవన్ పుణ్యమే. ప్రతినెల ఒకటవ తేదీన పెన్షన్లు ఇవ్వటానికి వెళ్తున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త పెన్షన్ అయినా ఇచ్చారా?, ఆల్మట్టి విషయంలో ప్రభుత్వం పట్టించుకోకుంటే మేమే కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం'అని స్పష్టం చేశారు.

## వెన్నె ముకగా నిలిచిన తిలక్‌వర్మ

(మొదటి పేజి (తరువాయి)



నుంచి ఇక్కడే ఉంటున్నాం. తాను కూకట్‌పల్లిలో జన్మించగా.. తన తల్లిదండ్రులు సైతం నగరంలోనే పుట్టారని తెలిపాడు. తిలక్ వర్మకు అన్న ఉన్నాడు. తను బీటెక్ చేశాడు. అతడు బ్యాడ్మింటన్‌లో నేషనల్ లెవల్‌కు వెళ్లాడు. తండ్రి ఎలక్ట్రికల్ వర్క్ చేసేవారని తెలిపాడు. తెలంగాణ బిడ్డ ఇక్కడ అని కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఏపీకి చెందిన వ్యక్తి విజయాలు సాధిస్తే తెలంగాణ వాడు అయ్యాడా అని ట్రోల్ చేశారు. అయితే తాను తెలంగాణకు చెందిన వాడినని తిలక్ ఓ వీడియోలో స్పష్టం చేశాడు.తిలక్ వర్మ చిన్నతనంలో అతడికి తండ్రి క్రికెట్ కోచింగ్ ఇప్పించడంలో ఇబ్బంది పడ్డారు. కోచింగ్ ఖర్చులు భరించలేకపోయేవారు. టెన్నిస్ బంతితో ఆడుతున్న సమయంలో మొదటి కోచ్ సలాం బయాష్ తిలక్ ను గుర్తించాడు. తన వంతుగా ఆయన శిక్షణ ఖర్చులను భరించి, తిలక్ వర్మకు అవసరమైన కిట్ అందించారు. ఇంటి నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగంపల్లి అకాడమీకి కోచ్ తన స్కూటర్ మీద తీసుకెళ్లేవారు. మొదట్లో ఫాస్ట్ బౌలింగ్ వేసిన తిలక్‌ను కోచ్ స్పిన్ మీద ఫోకస్ చేయాలని సూచించారు.

## సినిమాలు పైరసీపై ఐబొమ్మకు పోలీసుల ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్,సెప్టెంబర్ 30:** సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలిటీతో అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. ఈ సమవేశంలో హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, రామ్, నాగచైతన్య.. ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పటు పలువురు దర్శకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పని తీరును పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. మీటింగ్ సందర్భంగా సీవీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

## చిన్న కాంట్రాక్టర్‌లకు దసరా కానుక

### రూ 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థికశాఖ నిర్ణయం

**అమరావతి, సెప్టెంబర్30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల పక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కరూర్ ఘటన కలచివేసింది

### నాపై కోపం వుంటే చర్యలు తీసుకోండి.. టివీకె నేత విజయ్ వీడియో సందేశం

**చెన్నై,సెప్టెంబర్ 30 :** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను



ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకుపెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం అని అన్నారు.

## వచ్చే జనవరిలో క్వాంటమ్ ప్రారంభం

### సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం.....సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం

### ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి....విశాఖ సదస్సులో ఆలోచనలు పంచుకుందాం

### ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం.. ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగదారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు. వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది అని తెలిపారు. కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి విజనరి లీడర్



ఉంటే ఏపీ అద్భుతంగా డెవలప్‌మెంట్ అవుతుందని వెల్లడించారు. పూర్వోదయ పథకం అమలు చేయండి.........................

**ఆర్థికమంత్రి నిర్మలకు చంద్రబాబు వినతి**

పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. దేశంలోని తూర్పు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధప్రదేశ్‌ను ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పూర్వోదయ పథకం నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులపై చర్చించారు. దీంతో పాటు రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను మరింతగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

# శ్రీ అంబాభవాని మాత దేవాలయం అభివృద్ధికి కృషి

## టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ శ్రీ అంబాభవాని మాతకు ప్రత్యేక పూజలు

**పామిడి, సెప్టెంబర్ 30:**
శ్రీ అంబాభవాని మాత దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని శ్రీ భావసారక్షత్రీయ కాలనీలో వెలసిన శ్రీ అంబాభవాని మాతను దర్శించుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు అభివృద్దే మా లక్ష్యం అన్నారు. మనిషిని మనిషిగా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపు పొందుతామన్నారు. సంపాదించిన దానిలో కొంత సామాజికసేవ, నిరుపేదలను ఆదుకోవడానికి, ఆధ్యాత్మికతకు వినియోగించటం ద్వార మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందన్నారు. సేవాదృక్పధంతో ముందుకెళ్తే నిరంతరం దేవుని కృప మనపై ఉంటుందని తెలియజేశారు. శ్రీ అంబాభవాని మాత కృపతో అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తామని గుమ్మనూరు ఈశ్వర్ వెల్లడించారు. అంతకుముందు గుమ్మనూరు ఈశ్వర్ ఘనస్వాగతం పలికిన శ్రీ భావసారక్షత్రీయ అంబాభవాని సేవాసమాజ్ అధ్యక్షులు ముకుందరావు, శ్రీనివాసరావు, మంజూనాథరావు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జింకల సంజీవకుమార్, రాజేష్ నాయక్, సురేష్ రెడ్డి, బొమ్మా మోహన్, కరూరు శివశంకర్, కండ్లపల్లి శ్రీనివాసులు, వడ్డే ఆనంద్, నిరంజన్, రాజు, మహమ్మద్ రఫీ, టి.టి.రమణ్, రంగస్వామి, బాబావలి, వంకరాజుకాల్వ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ అంబాభవాని మాతకు పూజలు చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్


గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీ భావసారక్షత్రీయ అంబాభవాని సేవాసమాజ్ సభ్యులు


గుత్తి డీజల్ షెడ్‌లో దుర్గాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## డీజల్ షెడ్‌లో ఘనంగా ఆయుధపూజ

**గుత్తి, సెప్టెంబర్ 30:**
గుత్తి డీజిల్ షెడ్‌లో మంగళవారం స్థానిక డీజిల్ షెడ్ అధికారులు ఉద్యోగులు కలిసి ఆయుధ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దసరా పండగ పురస్కరించుకుని గుత్తి డీజల్ ఎలక్ట్రికల్ షెడ్ నందు దుర్గాష్టమి నవమి సందర్భంగాఆగణపతి స్వామి వారికి అమ్మవారికి పంచామృత అభిషేకం 108 నామములతో పూజ మంగళ హారతి తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ డీఎంఈ రమేష్ ఏడిఎంఈ సుంకన్న ఎస్ఎస్సి మెకానికల్ మనోజ్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ గోవిందరాజులు కార్మిక సంఘ ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవి అలంకారంలో శ్రీ తగ్గుపర్తమ్మ

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో కొలువైన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయమే అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక అలంకరణలో శ్రీ మారెమ్మ దేవి, శ్రీ దేవమ్మ అమ్మవార్లు..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30:**
ఉరవకొండ మండలం పరిధిలోని వ్యాసాపురం గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో కొలువైన శ్రీ మారెమ్మ దేవి, శ్రీ దేవమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ పూజారులు అమ్మవార్లకు ఆకు పూజ తో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


ఆకు పూజ అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ మారెమ్మ, శ్రీ దేవమ్మ అమ్మవార్లు

# గుత్తి పట్టణంలో స్వచ్ఛతా హి సేవ-2025


**గుత్తి, సెప్టెంబర్ 30:**
గుత్తి మునిసిపాలిటీ పరిధిలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో మంగళవారం మునిసిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన "స్వచ్ఛతా హి సేవ-2025 లో భాగంగా శ్రమదానం, శుభ్రత డ్రైవ్‌లు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో స్థానిక క్రీడాకారులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గ్రౌండ్లో నెలల తరబడి చేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు ఆ ప్రాంతంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ద్వారా గుర్తి మున్సిపాలిటీ పరిధిలో ఆహ్లాదకర వాతావరణం తయారవుతుందని తద్వారా ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహణకు ప్రజల నుండి ఆలూజమైన స్పందన లభిస్తుందని కమిషనర్ జబ్బర్ మీద పేర్కొన్నారు. కార్యక్రమములో భాగంగా స్థానిక గాంధీ సర్కిల్ వద్ద గల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో క్రీడాకారులతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ భాషా, గుత్తి కోట పరిరక్షణ సమితి విజయభాస్కర్ శానిటేషన్ సెక్రెటరీలు, స్వచ్ఛంద సంస్థలు , క్రీడాకారులు, మునిసిపల్ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడమైనదని కమిషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు.


స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ , పలువురు క్రీడాకారులు


స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ , పలువురు క్రీడాకారులు

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో వాసవీ మాత

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30 :**
బెళుగుప్పలో వెలసిన శ్రీ వాసవీ మాత (శ్రీ కన్యకా పరమేశ్వరి) అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం,మహిళా, యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు శ్రీ వాసవి మాత అమ్మవారిని చదువుల తల్లి శ్రీ దుర్గాదేవి అలంకారంలో అలంకరించి, సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.


శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవీ మాత

## సాయి మందిరంలో దుర్గా దేవిగా అమ్మవారు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 30 :**
అనంతపురంలోని రామచంద్ర నగర్ షిరిడి సాయిబాబా దేవాలయం నందు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న ఇచ్చారు. వేమన టెలిఫోన్ వద్ద ఉన్న బాబా మందిరంలో అమ్మవారు భక్తులకు సాక్షాత్కరించారు


రామచంద్ర నగర్ బాబా గుడిలో అమ్మవారు
వేమన టెలిఫోన్ భవన్ వద్ద బాబా గుడిలో అమ్మవారు

# వేములపాడు పెద్దమ్మ ఆలయంలో అన్నదానం

**యాడికి, సెప్టెంబర్ 30 :**
యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చెన్నకేశవ స్వామికి, శివాలయంలోని శివుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతి ఏటా అన్నదానం నిర్వహిస్తామని, కులమత బేధాలకు అతీతంగా వేములపాడు గ్రామ ప్రజలు పెద్దమ్మ తల్లి వద్ద తమ తమ మొక్కుబడులు తీర్చుకొని భక్తితో తీర్థ ప్రసాదములు మరియు అన్నప్రసాదాలు అందుకున్నారు... కోరిన కోర్కెలు తీర్చే తల్లి పెద్దమ్మ తల్లిగా గ్రామ ప్రజలు విశ్వసిస్తారు..ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పెద్దమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం


వేములపాడులో పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

## శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

### శ్రీ దుర్గాదేవి అలంకారంలో శ్రీ గౌరీ దేవి అమ్మవారు..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30 :**
బెళుగుప్పలోని శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు.మంగళవారం అర్చకులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో శ్రీ మంజునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కలశాన్ని ఏర్పాటు చేసి గౌరీదేవి ని శ్రీదుర్గాదేవి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు ఒకే రకమైన ఎర్రటి చీరలు ధరించి సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామం, మహాశివపురాణం చదివారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు.


శ్రీ దుర్గాదేవి అలంకరణలో శ్రీ గౌరీ దేవి అమ్మవారు


శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో ఎర్రటి చీరలు ధరించి సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు


శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో

# శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో పెద్దమ్మ తల్లి

**యాడికి, సెప్టెంబర్ 30 :**
శరన్నవరాత్రులను పురస్కరించుకొని యాడికి మండలం కేంద్రంలోని మైన్‌బజార్‌లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాల్లో అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం అమ్మవారి ఆలయంలో హెరీమం.దేవి అభిషేకం, రుద్రాభిషేకం. సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ, శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకి సేవ, వేద పారాయణం, స్వస్తి వచనం, విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. యాడికి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పెద్దమ్మ ఆలయ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.యాడికి లోని సొంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. కోన రోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. అంబా భవాని ఆలయంలో ఆయా అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్దలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి అమ్మవారు వద్ద అమ్మవారికి దున్నపోతు బలి ఇచ్చారు.


అమ్మవారికి దున్నపోతును బలి ఇస్తున్న దృశ్యం


పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం   పెద్దమ్మతల్లి . ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

# విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపండి

### శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

**కదిరి, సెప్టెంబర్ 30 :**
చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే సంఘ విద్రోహశక్తులపై ఉక్కు పాదం మోపాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. మంగళవారం కదిరి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం, కదిరి పట్టణ, రూరల్ స్టేషన్లు, రూరల్ సర్కిల్ ఆఫీస్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండకుండా ఫిర్యాదుదారుల పట్ల అలసత్వంగా వ్యవహరించకుండా నిబద్ధతతో విధులు నిర్వహించి నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు. రిసెప్షన్ కౌంటర్ ,లాకప్ గదులు, మహిళా హెల్ప్ డెస్క్, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న కేసులపై ఆరాతీశారు. కదిరి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ప్రధానంగా ఆయా ప్రాంతాలలో నమోదవుతున్న కేసుల గురించి, శాంతి భద్రతల సమస్యల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం చేయడంతో పాటు విజిబుల్ పోలీసింగ్ చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టాలన్నారు. రాత్రిపూట గ్రామాలను సందర్శించి, అవసరమైన గ్రామాల్లో పోలీసు నిద్రను చేపట్టి శక్తి యాప్ , బాల్య వివాహాలు,వివిధ సైబర్ నేరాలు, మోసాల తీరును వివరించి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.
గంజాయి, జూదం, అక్రమ మద్యం అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. రౌడీ షీటర్స్, పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలిని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది విధులు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఏమున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ శివ నారాయణస్వామి, సిఐలు డివి నారాయణరెడ్డి,నాగేంద్ర, నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు ఉన్నారు.


కదిరి పోలీసు స్టేషన్‌ను సందర్శించిన సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్‌ను పరామర్శిస్తున్న వైస్ ఎంపీపీ గజ్జల వెంగల్ రెడ్డి

## యూత్ వింగ్ అధ్యక్షుడు కొట్టం శేఖర్‌కు పరామర్శ

### బత్తలపల్లి వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి ..

**బత్తలపల్లి, సెప్టెంబర్ 30:**
ఆనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్సార్సీపీ యూత్ వింగ్ అధ్యక్షులు కొట్టం శేఖర్ ను మంగళవారం బత్తలపల్లి వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి పరామర్శించారు. మండలంలోని దంపెట్ల గ్రామానికి చెందిన కొట్టం శేఖర్ సోమవారం ఉన్నఫలంగా బీపీ పెరిగి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు అక్కడ నుంచి ఆనంతపురంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చేరారు. వారు వెంటనే హైదరాబాద్, బెంగుళూరు ఆసుపత్రులకు వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు బెంగుళూరుకు వెళ్లి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే బత్తలపల్లి వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి ఆసుపత్రికి చేరుకుని శేఖర్ను పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

## ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

**రోళ్ల, సెప్టెంబర్ 30 :**
మండల కేంద్రంలోని శివలింగప్ప స్వగృహంలో మంగళవారం దుర్గాష్టమిని పురస్కరించుకొని సందర్భంగా దుర్గ భవానికి ఘనంగా పూజలు నిర్వహించారు. దివంగత శివలింగప్ప కుమారులు తిప్పేస్వామి, శశికుమార్ దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు.తోలుతా కలశ స్థాపన, గంగపూజ, దేవి పారాయణము, మహా మంగళారాతి, తీర్థ ప్రసాద వినియోగము చేపట్టారు. వేకువజామునుంచి భక్తిశ్రద్దలతో దుర్గా భవాని కి వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు


ప్రత్యేక అలంకరణలో దుర్గాభవాని

## నేడు ఎంఎల్ఏ కందికుంట రాక

**తలుపుల, సెప్టెంబర్ 30:**
ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీలో భాగంగా బుధవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తలుపులలో పర్యటించనున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ పంచాయతీ పరిధిలోని కురుగుట్టపల్లిలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలని వారు కోరారు.



## బొలెరో, ద్విచక్ర వాహనం ఢీ ఒకని మృతి

**అగళి, సెప్టెంబర్ 30:**
మండల పరిధిలోని జంగమరపల్లి చెక్‌పోస్ట్ సమీపాన మంగళవారం మధ్యాహ్నం బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన కథనం మేరకు రొళ్ళ మండలం రంగనపల్లి గ్రామానికి చెందిన రంగప్ప (26) మధుగిరి తాలూకా మిడిగేశి ఓబళి నీరకల్లు గ్రామము డ్రైవర్ హాలప్ప బొలెరో వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.బొలెరో వాహనం పల్టీలు కొట్టి పొలంలోకి వెళ్లి పడిపోయింది.ఇంతలో బొలెరో వాహనం నుంచి డ్రైవర్ హాలప్ప దిగి పారిపోయాడు.అగళి మండలంలోని ఉల్లేకెర గ్రామంలోని తన అక్క ఇంటిలో దసరా పండుగకు వెళ్లి భోజనం ముగించుకొని రత్నగిరి రహదారిలో అగళి వైపు నుంచి రంగనపల్లికి బైక్ లో తిరిగి వెళుతుండగా రత్నగిరి వైపు నుంచి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం జంగమరపల్లి చెక్పోస్ట్ సమీపాన వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తలకు బలమైన రక్త గాయాలు తగిలి ముళ్ళ కంపలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాద సంఘటన తెలుసుకున్న తల్లిదండ్రులు రంగప్ప మృతి చెందడంతో మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. మృతుడు రంగప్పకు మధుగిరి తాలూకా మిడిగేశి ఓబళి,రెడ్డిహళ్లి సమీపానగల సత్తగానహళ్లి గ్రామంలో పెద్దలు ఇటీవలే పెండ్లి కుదుర్చి శివరాత్రికి వివాహం నిశ్చయించామని ఇంతలోనే ఇంతటి ఘోరం జరిగిపోయింది. అని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమైనారు.సమాచారం అందుకున్న ఏఎస్ఐ శ్రీరాములు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాల సేకరించి రంగప్ప మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి బొలెరో వాహనమును,బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




బోల్తా పడిన బొలెరో వాహనం. మృతి చెందిన రంగప్ప

# రైతుల కోసం ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన

### శ్రీ సత్య సాయి జిల్లాకు కేంద్ర పథకం వరం.. బిజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి..

**తనకల్లు, సెప్టెంబర్ 30:**
ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా రైతుల కోసం ప్రవేశపెట్టిందని బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ పథకం కింద దేశంలోని 100 జిల్లాలలో అమలుకు తెచ్చి, సుమారు లిలి24 వేల కోట్ల రూపాయల నిధులతో లక్షా 70 వేలమంది రైతులకు మేలు చేకూర్చనుందన్నారు. ఈ జాబితాలో శ్రీ సత్యసాయి జిల్లా ఎంపిక చేయబడిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ తనకల్లు మండల కేంద్రంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం శ్రీ సత్య సాయి జిల్లా ఎంపిక చేయడం ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. ఈ పథకం కింద రైతులకు పంటలలో గిట్టుబాటు ధర కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం, వ్యవసాయంలో నూతన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మహిళా రైతులు, యువ రైతులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం ద్వారా వారికి విశేష ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాబు రెడ్డి ప్రధాన కార్యదర్శి సురేంద్ర , హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు సురేష్ గోపి, నరేష్ కుమార్, సోము శేఖర్, రమేష్ నాయక్, శ్రీనివాసులు నాయక్ భార్గవ, వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.


ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న జేపీ కిసాన్ మోర్చా

## దుర్గామాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

**అమరాపురం, సెప్టెంబర్ 30:**
అమరాపురంలో దసరా ఉత్సవాలు సందర్భంగా పురాతన కాలంనాటి దేవాలయాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం. శ్రీ చోళ మాంబా దేవి ఆలయం. గౌడన కుంట గ్రామంలో వెలిసిన శ్రీ కెంచమాంబా దేవి ఆలయము. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి దుర్గా పరమేశ్వరి అలంకరణ అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. శ్రీ చోళ మాంబా దేవికి దుర్గామాత అలంకరణ అర్చకులు శ్రీనివాసులు నిర్వహించారు. శ్రీ కెంచమాంబ దేవికి దుర్గామాత అలంకరణ అర్చకులు చిదానంద స్వామి నిర్వహించారు. ఆయా దేవాలయాలలో మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా వివిధ రకాల పూజలు అభిషేకం కుంకుమార్చన తో పాటు అమ్మవారికి భక్తులు తెచ్చిన పూలతో అలంకరణ చేసి ఆయా , దేవాలయాలలో , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు అందజేశారు.


శ్రీ చోళ మాంబా దేవికి దుర్గామాత అలంకరణ


శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి దుర్గామాత అలంకరణ
శ్రీ కెంచమాంబ దేవికి దుర్గామాత అలంకరణ

## దుర్గామాతా నమోస్తుతే

**బత్తలపల్లి, సెప్టెంబర్ 30:**
శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలో 9వ రోజు మంగళవారం వివిధ ఆలయాల్లో అమ్మవార్లు. వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఫ్రెండ్స్ లెవన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు. శ్రీలలిత త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంలో అమ్మవారిని దుర్గామాతగా అలంకరించారు. కొల్లాపురమ్మ, బళ్లారి దుర్గమ్మ, అంకాలమ్మ, గంగమ్మ, పెద్దమ్మ, మహాలక్ష్మీదేవి ఆలయాల్లోనూ, సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వరక్షేత్రంలోని మహాంకాళీమాత ఆలయాల్లోనూ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భజన బృందాలచే భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లోని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ దర్శకర్తలు. ఫ్రెండ్స్ అసోషియేషన్ సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.


బత్తలపల్లి కొల్లాపూరమ్మ ఆలయంలో దర్శనమిస్తున్న అమ్మవారు


బత్తలపల్లిలో దుర్గామాత రూపంలో దర్శనమిస్తున్న శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి. అమ్మవారి విగ్రహం

## సింహ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ వీరభద్ర స్వామి

**అగళి, సెప్టెంబర్ 30:**
మండలం పరిధిలోని మధూడి గ్రామంలో కొలువైన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 9వ రోజు శ్రీ వీరభద్ర స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు మంగళవారం ఉదయం నుండి అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ వీరభద్ర స్వామి మూల విరాట్ కు పంచామృత తదితర అభిషేకాదులు నిర్వహించి వస్త్ర ఆభరణాలు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి నిత్య పూజ అనంతరం విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు ఉపవాస దీక్షలతో పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమ అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులలో భాగంగా ప్రతిరోజు వివిధ అలంకరణలో దర్శనమిస్తున్న స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకునేందుకు అధిక సంఖ్యలో నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.ఆలయ మండలి వారిచే వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు తో పాటు అన్న ప్రసాదం అందజేస్తున్నారు


సింహ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ వీరభద్ర స్వామి

# ఇసుక రవాణాలో ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు

### ధర్మవరం ఆర్డీవో మహేష్ ..

**బత్తలపల్లి, సెప్టెంబర్ 30:**
ఇసుక రవాణాలో ప్రభుత్వ మార్గదర్శకాలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆర్డీవో మహేష్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ మండలంలోని జ్వాలాపురం వద్ద ఏర్పాటుచేసిన ఇసుక చెక్‌పోస్ట్‌ను రెవెన్యూ అధికారులు,పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీ చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టే చర్యలను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా ఇసుక తరలించే వాహనాలను ఆపి సరైన ఇసుక బిల్లులు లేని వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. రాత్రి 10:30 గంటల సమయంలో చిన్నచిగులరేవు ఇసుక రీచ్ ను ఆకస్మిక తనిఖీలు జరిపి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లు, రెండు హిటాచీలు,రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులతో సీజ్ చేయించారు.సంబందిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇసుక రవాణా విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆర్డీవో ఆదేశించారు.


ఇసుక తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్న ఆర్డీవో మహేష్


చిన్నచిగులరేవు ఇసుక రీచ్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీవో మహేష్

# 5న సాదర కల్యాణమండపం నిర్మాణానికి భూమి పూజ

### ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలకు సన్మానం .. సాదర కులస్తుల కల్యాణ మండపం భూమి పూజకు ఆహ్వానం ..

**రోళ్ల, సెప్టెంబర్ 30 :**
సాదర కులస్థులను ఓబీసీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతోపాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గంలోని సాదర కులస్థులు ఘనంగా సన్మానించారు.మడకశిర నియోజకవర్గంలో సాదర, ఒక్కలిగా,లింగాయత్, కులస్తులు 80 వేల కుటుంబాలు ఉన్నాయని వారిని ఓబీసీ జాబితాలోకి చేర్చాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శనివారం జరిగిన అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల సాదర కులస్తులు వర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉండడం కేంద్రంలో ఓసి జాబితాలో ఉండడంతో కేంద్ర డిఫెన్స్,విద్య, ఉద్యోగ, అవకాశాలు కోల్పోతున్నారని కావున ఓబీసీ జాబితాలోకి చేర్చడానికి స్పీకర్ కేంద్ర బీసీ కమిషనర్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కి నివేదించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అభ్యర్థించిన విషయం తెలిసిందే, నియోజకవర్గంలోని సాదర కులస్థులకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల పెనుగొండ హిందూపురం మడకశిర నియోజకవర్గంలోని మల్లేగౌడ్ మధు,సోమశేఖర్, బ్యాడిగేరా మూర్తి, ఉమేష్ కుమార్ హిందూపురం పెనుగొండ రామకృష్ణారెడ్డి జయ రామప్ప లక్ష్మణ్ మూర్తి రఘునాథ్ గోపీనాథ్ రామచంద్రప్ప వీళ్ళందరూ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా ఈనెల 5 న హిందూపురంలో నిర్వహించే కళ్యాణమండపం భూమి పూజా కార్యక్రమానికి ఆహ్వానించారు.


ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుని సన్మానించి కళ్యాణ మండపం భూమి పూజకి ఆహ్వానిస్తున్న సాదర కులస్తులు

# వైసీపీ డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామ రక్ష

## డిజిటల్ బుక్ పోస్టర్ విడుదల..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 30 :**
వైసీపీ డిజిటల్ బుక్ కార్యకర్తలకు శ్రీరామ రక్షలాంటిదని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన డిజిటల్ బుక్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రెడ్ బుక్ పేరుతో వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి వైసీపీ నాయకులను వేదించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచేటందుకు వైసీపీ డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారని తెలిపారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు డిజిటల్ బుక్ ను క్యూఆర్ కోడ్ ద్వారా లేదా మీ మొబైల్ లో వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ను గానీ డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, టీడీపీ నాయకులు, ఏ అధికారి నుంచైనా ఇబ్బందులు ఎదురైతే వైసీపీ డిజిటల్ బుక్ నందు నమోదు చేయాలని సూచించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మీరు నమోదు చేసిన డిజిటల్ బుక్ ఓపెన్ అవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని, ఇందుకు ఎవరూ భయపడవద్దని, మీ వెన్నంటే ఉంటామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, వైసీపీ విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు మహబూబ్ బాషా, వైసీపీ నాయకులు మొట్రు ఈరన్న, మొట్రు దస్తగిరి, మేకల రాజు, ప్రసాద్, కొరవ సుందరం, సుక్క కుమార్, బారుసబ్బు అనీల్, కుదే సుధాకర్, లోకయ్య, బోయ శాంతిరాజు, జోమన్న, ముగతి ఏసన్న, మంచోది బజ్జప్ప, గజ్జన్న, రామాంజనేయులు, గబ్బు శాంతిరాజు, పూజారి రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి


పెద్దకడబూరులో వైసీపీ డిజిటల్ బుక్ పోస్టర్ విడుదల చేస్తున్న వైసీపీ నేతలు


మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

# గుడికల్ మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే బివి పరామర్శ

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30:**
ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ గ్రామంలో భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలి చనిపోయిన లక్ష్మీకాంత్ (70), నాగరాజు (50) భౌతికకాయాలకు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే గారి వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


కౌతాళం ఉన్నత పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

# జిల్లా పరిషత్ పాఠశాలలో పిచ్చి మొక్కల తొలగింపు

**కౌతాళం, సెప్టెంబర్ 30:**
భారీ వర్షాల కారణంగా కౌతాళం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిన గడ్డిని తొలగించడానికి పాఠశాల ఛైర్మన్ బసవరాజు సోదరులు లింగేష్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ట్రాక్టర్ ద్వారా మందు పిచికారి చేయించారు.. విద్యార్థులు మరుగుదొడ్డికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉండడం, ఆడుకునే ఆవరణంలో పురుగులు, కీటకాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పిచికారి చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సౌద్రి బసవరాజు,కురువ వీరేష్, ముకన్న, గిరి, బద్రి, అమ్ము వలీ, కకమ్ రామాంజినేయులు, జనసేన రామాంజినేయులు,నబీ సాబ్, గురు భీమ పాల్గొన్నారు.


మందు పిచికారి చేస్తున్న దృశ్యంల


ఎమ్మెల్యే బీవీని సన్మానించిన పెద్దకడబూరు టీడీపీ నేతలు

# ఎమ్మెల్యే బీవీని కలిసిన టీడీపీ నేతలు

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 30 :**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని మంగళవారం పెద్దకడబూరు మండల టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తమకు పెద్దకడబూరు మండల టీడీపీ కమిటీలో స్థానం కల్పించడానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దకడబూరు మండలంలో టీడీపీ సీనియర్ నాయకులను కలుకొని టీడీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## జాలవాడి గ్రామ టీడీపీ కమిటీ ఎన్నిక

### గ్రామ టీడీపీ అధ్యక్షులుగా బోయ యంకన్న..



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 30 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామ టీడీపీ కమిటీని మంగళవారం జిల్లా టీడీపీ కమిటీ ప్రకటించింది. టీడీపీ గ్రామ అధ్యక్షులుగా బోయ యంకన్న, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శిగా తాయన్న, టీడీపీ గ్రామ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాముడు, పార్వతి, సరస్వతి నియమితులయ్యారు. అలాగే టీడీపీ గ్రామ కార్యదర్శులుగా సత్యన్న, బోయ లక్ష్మన్న, బోయ భీమేష్, టీడీపీ గ్రామ కోశాధికారిగా కే. లక్ష్మన్న ఎంపికయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న మాట్లాడుతూ గ్రామంలో టీడీపీ బలోపేతానికి గ్రామ కమిటీ సైనికుల్లా పని చేస్తుందని తెలిపారు.

# బియ్యం లారీ ఆటో ఢీ .. ముగ్గురి మృతి

## మృతుల్లో ఇద్దరు మహిళలు, చిన్నారి ఏడుగురికి గాయాలు..

**పత్తికొండ, సెప్టెంబర్ 30:**
పత్తికొండ పట్టణంలో మంగళవారం సాయంత్రం బియ్యం లారీ వెనకనుంచి ఆగిన ఆటోను ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు ,ఒక చిన్నారి మృతి చెందారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సుమన్ భార్య భూమిక (36) ,కుమార్తె నిఖిత (3), పవన్ భార్య శిరీష(35) లు పండగ సరుకుల కోసం ముక్కెళ్ల నుండి పత్తికొండకు వెళ్లి అక్కడ బట్టలు, పండగ సరుకులు తీసుకుని ముక్కెళ్ల ఆటో స్టాండ్ లో ముక్కెళ్ల కు వెళ్లేందుకు వారు ఆటోలో కూర్చున్నారు. అయితే బియ్యం లారీ వెనకనుంచి ఆటో ను ఢీకొనడంతో ఆటో లో కూర్చున్న వారు మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగి పోయారు. అలాగే గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి. పట్టణంలోనే లారీ వెనకనుంచి ఆటోను ఢీకొట్టడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా కూడా అరుపులు కేకలతో నిండిపోయింది. క్షణంలో ఈ దుర్ఘటన జరగడంతో ఆ ప్రాంతం ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాద స్థలానికి చుట్టుపక్కల ప్రజలు చేరుకొని ఆటోలో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీయడానికి అందరూ ఉపక్రమించారు. అది కష్టం మీద మృతదేహాలను ఆటోలో నుంచి తీసి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పత్తికొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే ముగ్గురు మరణించారు. పండుగ సరుకుల కోసం, బట్టల కోసం వచ్చి మృత్యువాత పడటంపై ఆ కుటుంబాల్లో విషాదఛాయలనుకున్నాయి. మృతులంతా కూడా ముక్కెళ్ల గ్రామానికి చెందినవారు కావడంతో సమాచారం గ్రామానికి అందడంతో గ్రామ ప్రజలు ఆసుపత్రికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుటుంబ సభ్యుల రోదనతో ఆసుపత్రి ప్రాంతమంతా కూడా విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబీకుల ఏడుపులతో ఆసుపత్రి నిండిపోయింది. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించే లోపే ముగ్గురు కనుమూశారు. ఏడు మందికి ఈ ప్రమాదంలో గాయాలు తగిలాయి. పత్తికొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ముక్కెళ్ల గ్రామం అంతా కూడా విషాద ఛాయాలనుకున్నాయి. మృత్యువు ఎట్లా వెంటాడుతుందో ఈ దుర్ఘటన జరిగింది. మృతదేహాలను పోస్టుమార్టం కోసం పత్తికొండ ఆసుపత్రికి తరలించారు.


ఆటోను వెనుక నుంచి ఢీకొన్న లారీ


ప్రమాదంలో మరణించిన మహిళలు, చిన్నారి, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

# బేగారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కోసిగి, సెప్టెంబర్ 30:**
కాటి కాపరి గుంతలు తీసే బేగారుల సంఘం విస్తృత సమావేశం మంగళవారం కోసిగిలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు గారు హాజరై మాట్లాడుతూ స్మశానంలో గుంతలు తీసే కాటికాపర్లందర్నీ నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని స్మశానంలో మరణ ధ్రువీకరణ నమోదు చేసుకున్నందుకు మరో ఇద్దరిని ఉద్యోగులుగా నియమించాలని కాటికాపర్లకు ఆరోగ్య భీమా ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వమే ఉచితంగా చేయించాలని వృత్తి పరికరాలతో పాటు మా రక్షణకు అవసరమైన పరికరాల ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి స్మశానంలో వృత్తి చేసే వారందరికీ ప్రభుత్వ వృత్తి గుర్తింపు కార్డులు ఇవ్వాలి కాటికాపర్ల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు భాగంగా ప్రతి ప్రైవేట్ పాఠశాల కళాశాలలో ప్రభుత్వమే బాధ్యత వహించి ఉచిత విద్య అందించాలి అనంతరం కాటికాపరి గుంతలు తీసే బేగారుల సంఘం కోసిగి మండల అధ్యక్షులుగాఆవుల నరసయ్యను ప్రధాన కార్యదర్శిగా రామకోటి ఫిలిప్ మరో 19 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకోటి హనుమంతు సిఐటియు నాయకులు రాముడు మండలములోని వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశమైన బేగారుల సంఘం నాయకులు

# సీసీ రోడ్డుపై అక్రమ కట్టడాలు తొలగించాలని ధర్నా

## సీసీ రోడ్డునే కబ్జా చేయాలని మాజీ ప్రజా ప్రతినిధి యత్నం.. 200 మంది ప్రధాన రోడ్డుపై ధర్నా..

**కోసిగి, సెప్టెంబర్ 30:**
కోసిగి మండల కేంద్రానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి పెండ్యాల ఆదినారాయణ శెట్టి ప్రధాన సిసి రోడ్డుపైనే అక్రమ కట్టడాలు కడుతూ కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని కోసిగిలోని తొమ్మిదవ వార్డు రామక్కమ్మ అవ్వ కాలనీకి చెందిన సుమారు 200 మంది కాలనీవాసులు మంగళవారం రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా రామకమ్మ అవ్వ కాలనీ పెద్దలు బండి నాగరాజు, గుండెత్తే రామయ్య, మారెప్ప, కేబి నాగరాజు, తిక్కయ్య, సంజీవయ్య, నరసింహులు, సురేష్, ఈరమ్మ ,నరసమ్మ, తిక్కమ్మలు మాట్లాడుతూ పెండ్యాల ఆదినారాయణ శెట్టి అనే వ్యక్తి సిసి రోడ్డుపైన అక్రమ కట్టడాలు కట్టడమే కాకుండా ప్రభుత్వ పంచాయతీకి సంబంధించిన బోర్ కబ్జా చేసి తన ఇంటిలో వేసుకున్నాడని అలాగే సిసి రోడ్డు మధ్యలో పెయింట్తో మార్కు వేసి రోడ్డు మధ్యలో వరకు తనకు వస్తుందని కాలనీవాసులకు రోడ్డుపై తిరగకుండా చేస్తున్నాడని అలాగే అక్రమ నిర్మాణాలను ఆపాలని వారు తెలిపారు. మంగళవారం సుమారు 200 మందికి పైగా పెద్దలు, మహిళలు, పిల్లలు స్టేట్ బ్యాంకు ముందు ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. పెండ్యాల ఆదినారాయణ శెట్టి మాజీ ప్రజా ప్రతినిధి కావడం వల్లే అన్ని పార్టీల నాయకులు, అధికారులు ఆయనకు వత్తాసు పలుకుతూ సమస్యను పరిష్కరించడం లేదని మేము పేదవాళ్లం కాబట్టి మా వైపున ఎవరు నాయకులు, అధికారులు నిలబడి న్యాయం చేయడం లేదని డబ్బున్న ఆయనకే మద్దతు తెలుపుతున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రోడ్డుపైనే స్టేట్ బ్యాంకు కు సంబంధించి పార్కింగ్ లేకపోయినా ఆయన షాపులకు సంబంధించి రోడ్డులోనే దుకాణాలు ఏర్పాటు చేసి అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారని స్టేట్ బ్యాంకుకు వచ్చినవాళ్లు రోడ్డుపైనే బైకులు వదలడంతో కాలనీలోకి కనీసం నడిచి వెళ్లడానికి కూడా స్థలం లేదని రోడ్డును కూడా నాదేనంటూ ఆయన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు మండిపడ్డారు. సుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించడంతో పెద్ద ఎత్తున వాహనాలు ట్రాఫిక్ జామ్ లో నిలబడి పోయాయి. సమాచారం తెలుసుకున్న సీఐ మంజునాథ్ ఆదేశాలతో ఏఎస్ఐ తిరుపాల్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి ,కానిస్టేబుల్ శ్రీనివాసులు కాలనీవాసులకు సర్ది చెప్పగా చాలాసేపు పోలీసులు కాలనీవాసులు వాగ్వాదం చేసుకున్నారు సానుకూలంగా పోలీసులు కాలనీవాసులకు సమాధానమిచ్చి సమస్యను పరిష్కరిస్తామని పై అధికారులకు తెలిపి చెప్పడంతో వారు సద్దుమణి గారు సమస్య పరిష్కరించకపోతే పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని కాలనీవాసులు తెలిపారు.


కోసిగిలో ఆందోళన చేస్తున్న 9వ వార్డు ప్రజలు


కోసిగిలో ఆందోళన చేస్తున్న తొమ్మిదవ వార్డు ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

# టెక్స్టైల్ పార్కు స్థానంలో చేనేత పార్కు నిర్మించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ ..

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30:**
కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం శాశ్వత సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తి ఉద్యమాలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు . మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో సురేష్ అధ్యక్షతన ప్రాంతీయ కమిటీ సమావేశం నిర్వహించారు.అందులో భాగంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం ఎమ్మిగనూరు కార్యదర్శి పి. గోవిందు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతంలో అత్యధిక చేనేత కార్మికులు ఉపాధిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు . ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్కు నిర్మాణానికి పథకాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం వస్తుందని అన్నారు. ఎమ్మిగనూరులో కేవలం టెక్స్టైల్ పార్కు వల్ల స్థానిక ఎమ్మిగనూరు పట్టణ చేనేత కార్మికులకు ఉపాధి ఏమాత్రం దొరుకుతుందో ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.స్థానిక శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఇటీవల జరిగిన శాసనసభలో ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు మీడియా ద్వారా ప్రచురిత మైందని తెలిసింది. ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్కు స్థానంలో చేనేతలకు ఎక్కువ ఉపాధి కల్పించే చేనేత పార్కును ఏర్పాటు చేయడం వల్ల స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్కు వల్ల పవర్ మగ్గాలు తక్కువమంది చేనేత కార్మికులకు మాత్రమే పని కల్పించే అవకాశం ఉందని అంటున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్కు ను శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల మంత్రులు స్థానిక ఎమ్మెల్యే మరోసారి భూమి పూజ నిర్వహించారని తెలిపారు. ఈ టెక్స్టైల్ పార్కు చేనేత పార్కుకు విధి విధానాలు రూపొందించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలో 40 శాతం చేనేత కార్మిక జనాభా ఉన్నదని, అయితే గతంలో కోపరేటివ్ వ్యవస్థ బలంగా ఉండి శ్రీ మాచాని సోమప్ప గారి హయాంలో చేనేత కార్మికులకు ఉపాధి, చేనేతలకు ఇల్లు కేటాయించారని తెలిపారు. అయితే ఎమ్మిగనూరు చేనేత కోఆపరేటివ్ సొసైటీ నిధుల కొరత వల్ల నిర్వీర్యమైందని ఆరోపించారు. ప్రస్తుతం ఎమ్మిగనూరులో రేషన్ మగ్గాలపై పట్టు చీరలు పట్టు పంచలు పట్టు వస్త్రాలు తయారు చేస్తున్నారని అన్నారు ఇక్కడ కనీసం చేనేత వస్త్రాలకు అవసరమైన ముడి సరుకులు డైరెక్ట్ గా చేనేత కార్మికునికి అందించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుడు నేసిన పట్టు వస్త్రాలకు ఎమ్మిగనూరు పట్టణంలో ఎక్స్పోర్ట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల పట్టు వస్త్రాలు నేసిన చేనేత కార్మికుడు ఉపాధిని పొంది తను నేసిన పట్టు వస్త్రాలను మార్కెట్లో డైరెక్టుగా అమ్ముకోవడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందుతాడని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు పట్టుదలతో ఎమ్మిగనూరు చేనేత కార్మికులను దృష్టిలో పెట్టుకొని చేనేత పార్కుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమంతు,రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, రమేష్, అబ్బాస్, చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని కలిసిన సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నాయకులు



క్యారమ్స్ పోటీలకు ఎంపీ మేడా రఘునాథరెడ్డిని ఆహ్వానిస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులు

## క్యారమ్స్ పోటీలకు ఎంపి మేడాకు ఆహ్వానం

**నందలూరు, సెప్టెంబర్ 30 :**
నందలూరు రైల్వే కేంద్రంలో వచ్చేనెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సౌత్ ఇండియా లెవెల్స్ క్యారమ్స్ పోటీలకు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, నందలూరు ఎంపీపీ మేధా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి లను టోర్నమెంట్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. ఈ ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి డబల్ విజేతలకు అందజేసే 40 వేల రూపాయల ప్రథమ బహుమతిని తాను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.



టిడిపి నాయకులకు ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు

## వాసవీమాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఇన్చార్జి రితేష్ రెడ్డి

**బద్వేల్ , సెప్టెంబర్ 30:**
శరన్నవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య తోపాటు పలువురు నాయకులకు ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనమర్లపూటి ప్రసాద్, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు తో పాటు పలువురు కమిటీ సభ్యులు వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారి సన్నిధిలో టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి



ఆయుధ పూజ నిర్వహించిన దృశ్యం

## విజయానికి నిర్వచనమే విజయదశమి

### పనిలో విజయం సాధించడానికి ఆయుధ పూజ..

**ముద్దనూరు, సెప్టెంబర్ 30:**
మనం చేస్తున్న పనిలో విజయం సాధించడానికి ఆయుధ పూజ సంవత్సరానికి ఒకసారి వచ్చే విజయదశమి పండుగ రోజున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని గురు ఆంజనేయ స్వామి రైస్ మిల్, గురు సాయి లారీ ట్రాన్స్పోర్ట్ అధినేత గురప్ప పేర్కొన్నారు. స్థానిక తాడిపత్రి కడప జాతీయ రహదారిలో ఉన్న తన ఇంటి ఆవరణలో మంగళవారం భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజించి, అనంతరం లారీలను, రైస్ మిల్లు లోని యంత్రాలను దూప ద్వీప నైవేద్యాలతో పసుపు కుంకుమలతో అలంకరిస్తూ కాయ కర్పూరాలు పరికరాలకు అర్పిస్తూ పరికరాలపై ఉన్న భక్తిని వారు వారి కుటుంబ సభ్యులు భక్తిని చాటుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇతర లారీ ట్రాన్స్పోర్ట్ అధినేతలు, తన తోటి స్నేహితులు,వివిధ గ్రామాల ప్రజలు తన సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలకు పూజలు చేసిన దృశ్యం

## ఆర్ఎంపీ చికిత్స విధివిధానాలపై మండలిలో చర్చిస్తా

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ..

**దువ్వూరు , సెప్టెంబర్ 30 :**
గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ,పిఎంపీ చికిత్సల విధి విధానాలపై అసెంబ్లీలో చర్చిస్తానని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహంలో దువ్వూరు మండలానికి చెందిన ఆర్ఎంపీల ప్రతినిధులు ఎమ్మెల్యేని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎంపీ, పిఎంపీ వ్యవస్థలపై పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు . ఆర్ఎంపీ,పిఎంపీ వ్యవస్థలపై లిఖితపూర్వకంగా వినతి పత్రం ఎమ్మెల్యేకు అందించారు. ఆర్ఎంపీ ,పిఎంపి లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలపై ఒత్తిడి రాకుండా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఆర్ఎంపిలు గా విధులు నిర్వహిస్తున్న ప్రతినిధులకు ప్రభుత్వం నుంచి గుర్తింపును అందివ్వాలని కోరారు. వీలైతే ప్రభుత్వం ద్వారా వారికి శిక్షణను కూడా అందించి గుర్తింపు పత్రాలను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు,ఆర్.ఎం.పి ప్రథమ చికిత్సల మండల మండల అధ్యక్షులు అమీర్ భాష, ఉపాధ్యక్షులు ఎల్. తాహిర్ హుస్సేన్, కార్యదర్శి జయకృష్ణ, కోశాధికారి దస్తగిరి, సహాయ కార్యదర్శి కే. నరసింహులు, ఆర్ఎంపీ వైద్యులు షబ్బీర్ బాష, శ్రీనివాసులు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఆర్ఎంపీలు

## పదవీ విరమణ చేసిన తహసీల్దార్ ఈశ్వరయ్యకు సన్మానం

### మాజీ మండల అధ్యక్షుడు అమర్ నాథ్ రెడ్డి.. రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ ఆంజనయ్య..

**బద్వేల్ , సెప్టెంబర్ 30:**
లింగాల మండలం తహసిల్దార్‌గా పనిచేస్తూ మంగళవారం పదవీ విరమణ చేసిన తహశీల్దార్ ఈశ్వరయ్యను అట్లూరు మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి , రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ అంజనయ్య ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ తాహశీల్దార్ తుమ్మాది ఈశ్వరయ్య సుదీర్ఘకాలం 39 సంవత్సరాలుగా రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో పేదల కష్టాలను చూసిన వ్యక్తి ప్రజలకు ,రైతులకు అనేక సేవలు అందించారని ఎన్ని ఒడి దుడుకులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో ఎదుర్కొన్నారని కొనియాడారు. రెవిన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామకం పొంది రెవెన్యూ ఇన్స్పెక్టర్గా తహసిల్దార్‌గా రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించారని తెలిపారు. ఈయన పనిచేసిన ప్రతి మండలంలోనూ రైతుల దగ్గర మన్నలు పొందారన్నారు. రిటైర్మెంట్ కార్యక్రమంలో కోనరాజు పల్లి (బొగ్గుల) పోతిరెడ్డి సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



తహసీల్దార్ ఈశ్వరయ్య దంపతులను సత్కరించిన నాయకులు

## మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన వాసవీమాత

**నందలూరు, సెప్టెంబర్ 30:**
మండలంలోని నాగిరెడ్డి పల్లె గ్రామంలో అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8 వ రోజు మంగళవారం మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో పంచామృ తాభిషేకం, చండీ పారాయణం,నిర్వహించారు. సాయంత్రం స్థానిక బస్టాండు కూడలి నుండి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం వరకు ప్రత్యేకంగా తయారు చేసిన దున్నపోతును యువజన సంఘం ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల నడుమ బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, ఉపాధ్యక్షులు మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ప్రత్యేకంగా తయారుచేసిన దున్నపోతును ఊరేగిస్తున్న దృశ్యం



మహిషాసుర మర్దిని అలంకారంలో కన్యకా పరమేశ్వరి

## పదవీ విరమణ చేసిన తహసీల్దార్ ఈశ్వరయ్యకు సన్మానం

### వీఆర్ఏల అసోసియేషన్ నాయకులు

**బద్వేల్ సెప్టెంబర్ 30:**
కడప జిల్లా పులివెందుల రెవిన్యూ డివిజన్ పరిధిలోని లింగాల మండలం తహసిల్దార్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన తహసీల్దార్ ఈశ్వరయ్య ను ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపూలు నాగేశం మాట్లాడుతూ తాహశీల్దార్ తుమ్మాది ఈశ్వరయ్య సుదీర్ఘకాలం 39 సంవత్సరాలుగా రెవిన్యూ డిపార్ట్ మెంట్‌లో పేదల కష్టాలు ఎరిగిన ఈయన. ప్రజలకు. రైతులకు. అనేక సేవలు అందించారని ఇన్ని ఒడి దుడుకులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో ఎదుర్కొన్నారని ఆయన కొనియాడారు. రెవిన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం పొంది రెవెన్యూ ఇన్స్పెక్టర్గా తహసిల్దార్ గా రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించారని ఆయన తెలిపారు ఈయన పనిచేసిన ప్రతి మండలంలోనూ ముఖ్యంగా వీఆర్ఏలను తన కన్న బిడ్డల్లాగా తన ఒడిలో చేర్చుకొని తన ఆప్యాయతను చూపిన గొప్ప మనసున్న వ్యక్తి అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తాహశీల్దార్ ఎన్. ఆంజనయ్య. వీఆర్ఏలు భాస్కర్. శ్రీనివాసులు. %%. గురు స్వామి. శ్రీరాములు,. తదితరులు పాల్గొన్నారు,



తహసీల్దార్ ఈశ్వరయ్య దంపతులను సత్కరించిన వీఆర్ఏల అసోసియేషన్ నాయకులు

## సిద్ధిధాయని అలంకారంలో శ్రీశైల భ్రమరాంబ

### కైలాస వాహనంపై శివపార్వతులు..

**శ్రీశైలం, సెప్టెంబర్ 30 :**
శ్రీశైల మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారు సిద్ధిధాయని అలంకారంలో శివపార్వతులు కైలాస వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఉభయ దేవాలయాల్లో అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేయుంచి అలంకరణ పూజలను అర్చక స్వాములు ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు మహా మంగళహారతులు ఇచ్చి డప్పు వాయిద్యాల నడుమ కోలాటం నడుమ విద్యుత్ దీప కాంతుల నడుమ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు. ఈ గ్రామోత్సవం శ్రీశైలం పురవీధుల్లో ఎంతో వైభవంగా ముందుకు సాగింది గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను చూసి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## పిల్లలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్ ఐ. మల్లికార్జున రెడ్డి..



**నందలూరు, సెప్టెంబర్ 30 :**
పిల్లలు వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు "మైనర్ డ్రైవింగ్" పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఎస్సై ప్రజలను కోరారు.

## దసరా ఉత్సవాలకు ఎంపి మేడాకు ఆహ్వానం

**నందలూరు, సెప్టెంబర్ 30 :**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలకు రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డిని మంగళవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆహ్వానించారు. దసరా పండుగ రోజున అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అందుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు చలపాటి నరసింహ, వల్లంకొండు చంద్రశేఖర్, పరిటాల ప్రసాద్, మంచి కంటి నారాయణ పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డిని దసరా ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న దృశ్యం

## దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యే ఆకేపాటికి ఆహ్వానం

**నందలూరు, సెప్టెంబర్ 30 :**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలకు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ని మంగళవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆహ్వానించారు. దసరా పండుగ రోజున అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అందుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు చలపాటి నరసింహ, వల్లంకొండు చంద్రశేఖర్, పరిటాల ప్రసాద్, మంచి కంటి నారాయణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆకేపాటిని ఆహ్వానిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులు

## రాజరాజేశ్వరీ దేవిని దర్శించుకున్న చల్లా రాజగోపాల్ దంపతులు

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 30:**
ప్రొద్దుటూరు పట్టణంలోని శాస్త్రి నగర్‌లో ఉన్న శ్రీ రుణ విమోచనేశ్వర స్వామి సమేత రాజరాజేశ్వరీ దేవిని టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా వారిని ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించారు. మూలవిరాట్టు లను దర్శించుకుని చల్లా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మహిషాసుర మర్దిని అలంకారాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో చల్లా దంపతులు

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ సెప్టెంబర్ 30:**
శరన్నవరాత్ర మహోత్సవం సందర్భంగా మంగళవారం సాయంకాలం బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ , మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి , పెద్దిరెడ్డి అమర్నాథ్ రెడ్డి , కెవి సుబ్బారెడ్డి శివయ్య స్వామి తో పాటు పలువురు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామిని దర్శించుకున్నారు. వారికి అధ్యక్షులు సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ



ఏరియా వైద్యశాల అబ్జర్వర్ కమిటీ చైర్మన్‌కు
వినతి పత్రం సమర్పించిన దృశ్యం

## మూడు నెలలుగా జీతాలు లేవు

**ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది ఆవేదన ..**

**నెల్లూరు, సెప్టెంబర్ 30 :**
కావలి ఏరియా వైద్యశాలలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది గత మూడు నెలలుగా (జూన్ 2025 నుంచి) జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శాసనసభ్యులు, ఏరియా వైద్యశాల అడ్వైజర్ కమిటీ చైర్మన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆసుపత్రిలో టాయిలెట్స్, వార్డులు, ఆపరేషన్ థియేటర్ సహా ఆవరణం మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తాము విధులను సక్రమంగా నిర్వహిస్తున్నామని సిబ్బంది తెలిపారు. అయినా జీతాలు అందకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బకాయిలతో సహా జీతాలు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు దామా అంకయ్య కావలి సి పి ఐ నాయకులు నాగరాజు కోరారు.



## బొబ్బేపల్లి ఆధ్వర్యంలో భారీగా జనసేనలోకి చేరికలు

**నెల్లూరు, సెప్టెంబర్ 30:**
తోటపల్లి గూడూరు మండలంలోని విలుకాని పల్లిలో మంగళవారం బొబ్బేపల్లి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు జనసేనలో భారీగా చేరినాయి. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదర్శవంతమైన నేతని కొనియాడారు. కుల,మత,వర్గ భేదాలు లేకుండా జనసేనలో అందరూ సమానమే అని అన్నారు. ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు గ్రామాల అభివృద్ధికి జన సేనను బలపరచాలని తెలిపారు. 15 కుటుంబాలను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పల్లెం రాజేష్,పర్వత సుబ్రహ్మణ్యం,గది వెంకయ్య, నాన్న మహేష్,తుమ్మతాటి శశి, గద్ది శ్రీనివాసులు,గోను పవన్,గోడ రామయ్య తదితరులు పాల్గొన్నారు.



జనసేనలో చేరిన వెంకన్నపాలెం గ్రామస్తులు

## పవన్ కళ్యాణ్ ఆశయాలు గుర్తించి జనసేనలోకి చేరికలు

**నెల్లూరు, సెప్టెంబర్ 30:**
వైసీపీ నుంచి జనసేన పార్టీ చేరినట్టు జనసేన సర్వేపల్లి నియోజకవర్గం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని ఈపూరు వెంకన్నపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన వైపు చూస్తున్న గ్రామాలు చూస్తున్నాయని ఆయన తెలిపారు. నేను నా జన సైనికుడు మన గాజు గ్లాసు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతిపక్ష పార్టీల నుండి జనసేన పార్టీలో కి అనేకమంది వస్తున్నారని ఆయన తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు , ఏఎంసి డైరెక్టర్ గమ్మినేని వాణి భవాని నాయుడు గారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమం. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం స్థానిక ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేసే విధంగా జనసైనికులతో వారి కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు మరియు ప్రతి జనసైనికుడు ఇంట్లో జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసు ఉండే విధంగా కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తారన్నారు.

## శ్రీ దుర్గాదేవి అలంకారంలో శ్రీ కామాక్షితాయి

**నెల్లూరు,సెప్టెంబర్ 30:**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం లో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా తొమ్మిదవ రోజు మంగళవారం శ్రీ కామాక్షితాయి అమ్మవారు శ్రీ దుర్గ దేవి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహవాచనం, కలశ పూజలు, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహా నవావరణ పూజ నిర్వహించారు. శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్య ప్రదర్శన,విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు, త్రాగునీరు,అన్నప్రసాద వితరణ, శానిటేషన్, ఉచిత వైద్య శిబిరం ఆలయ కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షించారు.



## జీఎస్‌టీ 2.0పై ప్రజలకు అవగాహన అవసరం

**ఎంపీ వేమిరెడ్డి..**

**నెల్లూరు, సెప్టెంబర్ 30 :**
పేద, మధ్య తరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జీఎస్‌టీ 2.0పై అవగాహన కల్పించే నిమిత్తం జీఎస్‌టీ జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సోమసుందర ప్రసాద్ తదితరులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగాఅక్టోబర్ 8 జీఎస్‌టీపై నిర్వహించే అవగాహన సదస్సుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానించారు. జీఎస్‌టీ 2.0పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కర పత్రాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని వివరించారు. నిత్యావసరాల ధరలు తగ్గడంతో పాటు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు,కృష్ణ మోహన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జీఎస్టీ 2.0 కరపత్రాలను ఆవిష్కరించిన
ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

## బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు

**నెల్లూరు, సెప్టెంబర్ 30 :**
మినగల్లు గ్రామంలో వైసిపి నాయకుడు ఓచర్ల రామ్ గోపాల్ అతని అనుచరుల దౌర్జన్యాలు ఇక సాగవున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ . ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామంలో వైసీపీ గుండాల దాడిలో గాయపడ్డ పట్టా శ్రీకాంత్, మస్తాన్, సుధీర్ మరియు త్రిలోక్ సాయి కుటుంబాలను టిడిపి మండల నాయకులు పరామర్శించారు. ఆధిపత్యం కోసం మినగలు గ్రామంలో వైసిపి నేతల చేస్తున్న అరాచకాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో అక్రమాలు అరాచకాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. 16 నెలల టిడిపి పాలనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు ఇలాంటి మౌలిక సదుపాయాలతో సమకూరు స్తున్నారన్నారు. టిడిపి పాలనలో పార్టీలకు అతీతంగా అనారోగ్య పీడితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న విషయాన్ని బెజవాడ జగదీష్ గుర్తు చేశారు. సామాన్యులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆధిపత్యం కోసం గ్రామాలలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు మానుకోవాలని ఆయన ఆయన హితవు పలికారు. వాట్సాప్ స్టేటస్ లలో వైసిపికి సంబంధించిన ఫోటోలు పెట్టుకోలేదని విద్యార్థులను సైతం వేధిస్తున్న వైసిపి నాయకుల తమ చర్యలు మానుకోవాలని కోరారు. అమాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసిపి నాయకుల పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బెజవాడ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,కెవి శేషయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు బత్తల హరికృష్ణ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పీతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



బాధితున్ని పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

## బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్**

**ఆదోని, సెప్టెంబర్ 30:**
బన్నీ ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించడానికిదేవరగట్టు పరిసర గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ పేర్కొన్నారు. అక్రమ మద్యం , నాటుసారా కట్టడికి గట్టి చర్యలు చేపట్టా మనీ స్పష్టం చేశారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 5 చెక్ పోస్టులు , 10 పికెట్లు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. బన్నీ కర్రల సమరంలో ఎవరైనా కర్రలతో ఇతరుల పైన ఘర్షణలకు పాల్పడే వారిని , అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మంది పై బైండోవర్ లు నమోదు చేసినట్లు చెప్పారు. 100 రాత్రిపూటసిసి కెమెరాలు, 700 ఎల్ఈడిలైట్లు, 10 డ్రోన్ కెమెరాలు , వీడియో కెమెరాలు, కంట్రోల్ రూమ్ సిసి కెమెరాల నిఘాలో బన్ని ఉత్సాహం కోసం ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు. బన్ని ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చే చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి అని ఎస్పీ పేర్కొన్నారు. సంప్రదాయాన్ని గౌరవిస్తామని, అయితే పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠినచర్యలు తప్పవని పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి, అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.
బన్ని ఉత్సవం అనేది సంప్రదాయం, కర్రల సమరం కాదు, కర్రల సమరం అనేదే లేదు. అది అపోహ మాత్రమేనన్నారు. కర్రల సమరం, కర్రల సమరానికి సమాయత్తం అనే పదాలు మీడియాలో వాడకూడదని వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కొందరు సృష్టించినదే , జైత్రయాత్రలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం చేసే దానికి కర్రలతో వెళతారన్నారు. కొందరు వ్యక్తులు మనస్పర్ధలతో ఈవిధంగా కర్రలతో దాడులకు పాల్పడడం చేస్తున్నారన్నారు. అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నెరణికి , నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లేటప్పుడు మా గ్రామానికి విగ్రహాన్ని తీసుకెళ్తే వర్షాలు పడి , పంటలు బాగా పండుతాయనే నమ్మకంతో ఈవిధంగా చేస్తారన్నారు. బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి,కొత్తపేట, అరికెర, ఎల్లార్తి, గ్రామాలలో పోలీసు మరియు రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాము. ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారిని మరియు అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మందిని బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. న్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్

## బైచిగిరిలో అంబా భవాని దేవాలయంలో పూజలు

**మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ ..**

**ఆదోని సెప్టెంబర్ 30:**
ఆదోని మండలంలోని బైచిగేరి గ్రామములో వెలసిన శ్రీ అంబా భవాని దేవాలయంలో అమ్మవారికి పూజలు చేసి అర్చనలు, అభిషేకాలు, నిర్వహించారు, పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసవన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్, తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బసవన్న గౌడ్ ను మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ సన్మానించారు, బైచిగిరి గ్రామంలో ఉన్న గంగపుత్రులు, గంగాభవాని దేవాలయం పెద్దలు ప్రకాష్ జైను గంగాభవాని దేవాలయం వద్ద పూజలు అనంతరం శాలువా కప్పి సన్మానించారు.



అంబా భవాని మాతను అలంకరించి పూజలు చేసిన దృశ్యం





మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జై ఎన్నో సన్మానిస్తున్న బైచిగేరి గంగాభవాని దేవాలయం పెద్దలు .బైచిగిరిలోనే అంబా భవాని దేవాలయంలో అన్నదానం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం

## అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలుకు చర్యలు చేపట్టాలి

**మంత్రి ఆనం ..**

**నెల్లూరు,సెప్టెంబర్ 30:**
ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు త్రాగునీరు %-% సాగునీరు అందుబాటులో ఉండేలా చేపట్టాల్సిన చర్యలు, రోడ్లు – ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జరిగింది. అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొని నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రికి వివరణ ఇచ్చారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో పారదర్శకత, వేగం ఉండేలా పథకాలు ముందుకు సాగాలని సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తనకు ప్రథమ కర్తవ్యమని,ప్రతి కుటుంబం అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి పొందేలా కృషి చేస్తానని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



జిల్లా కలెక్టర్ కుటుంబానికి ఘనసత్కారం

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు,సెప్టెంబర్ 30 :**
శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా నగరంలోని స్తానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారిని మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కుటుంబసమేతంగా దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు . ఆలయ ఈఓ ,దేవాదాయశాఖ సహయ కమిషనర్ కొవూరు జనార్ధన రెడ్డి , ఆలయ పండితులు కలెక్టర్ కు పూర్ణకుంభంతో స్వగతం పలికి , అలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సూర్యప్రభ వాహనసేవలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, సెప్టెంబర్ 30 :**
అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా కొనసాగుతున్నాయి. టిటిడి ఛైర్మెన్ బిఆర్ నాయుడు, ఇతర సభ్యులతో కలిసి కోవూరు ఎమ్మెల్యే టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులైనవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీవారి సాలకట్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సూర్యప్రభ వాహన సేవలో పాల్గొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన ఏడుకొండలవాడు సూర్యప్రభ వాహనంపై కొలువు తీరి భక్తులకు అభయ ప్రదానం చేశారు. వాహనసేవను తిలకించేందుకు భారీగా భక్తులు మాడవీధుల్లోకి తరలివచ్చారు. సూర్యుడు సకలరోగ నివారకుడు,ఆరోగ్య కారకుడు, ప్రకృతి చైతన్య ప్రదాతని అర్చకులు ఈ సందర్భంగా సూర్యప్రభ విశిష్టతను భక్తులకు వివరించారు.



సూర్య ప్రభ వాహన సేవలో కోవూరు ఎమ్మెల్యే

## శ్రీశైల మల్లన్నకు ధర్మ ప్రచార రథం

**శ్రీశైలం, సెప్టెంబర్ 30 :**
శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లకు హైదరాబాదుకు చెందిన బాలమ్ సుధీర్ దేవస్థానానికి సుమారు 72 లక్షల విలువగల ధర్మ ప్రచార రథాన్ని విరాళంగా అందించారు. ఈ రథానికి ఉదయం గంగాధర మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వణ అధికారి ఎం. శ్రీనివాసరావు దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు అర్చక స్వాములు వేద పండితులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి నిర్వహణ అధికారి మాట్లాడుతూ ఈ ధర్మ ప్రచార రథం వివిధ ప్రాంతాలలో దేవస్థానం తరపున ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు వినియోగించడం జరుగుతుందని తెలిపాడు. దాత మాట్లాడుతూ దేవస్థానానికి ధర్మ ప్రచార రథాన్ని సమర్పించడం తమ పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు.



ధర్మ ప్రచార రథానికి పూజలు చేస్తున్న అర్చక స్వాములు

# కాలువపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి అమ్మవారు..
సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు..



శ్రీ దుర్గాదేవి అలంకరణలో శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారు

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30 :** బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి గ్రామంలో స్వయంభు గా వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయమే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, రాత్రికి భజనలు చేశారు.



ప్రత్యేక అలంకరణలో పద్మావతి వెంకటరమణ స్వామి
శ్రీ దుర్గాదేవి అలంకారంలో బూదిగుమ్మ పద్మావతి అమ్మవారు

# శ్రీ దుర్గాదేవి అలంకారంలో బూదిగుమ్మ శ్రీ పద్మావతి అమ్మవారు

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30 :** బెళుగుప్ప మండలం పరిధిలోని బూదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయం ప్రధాన అర్చకులు వాసుదేవరాయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.చదువు, మనసు, బుద్ధి, శరీరం, ఏది మనసులో తలుచుకుని ఏ పని తలపెట్టిన నిర్విఘ్నంగా నెరవేరాలని తల్లిని ప్రార్థిస్తూ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సకల సంపదల ఐశ్వర్యములు సకల విద్యలు కలిగేలా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# విద్యుత్ షాక్‌తో మహిళ మృతి




విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మంజుల

**బెళుగుప్ప, సెప్టెంబర్ 30:** బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం గ్రామంలో మంగళవారం దసరా పండగపూట విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మంజుల (48) మంగళవారం పండుగ సందర్భంగా ఇంటిని శుభ్రం చేస్తుండగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మంజులకు ఇద్దరు కుమార్తెలున్నరన్నారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు.

# దుర్గాదేవి అలంకరణలో గంగా మాత

**ఆదోని సెప్టెంబర్ 30:** ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని దేవాలయంలో గంగాభవాని మాతను దుర్గాదేవి అలంకరణలతో వివిధ రకాల పూలతో అర్చక స్వాములు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావు లో కన్నుల పండుగగా అలంకరించడం జరిగింది. భక్తులకు గంగాభవాని మాత దుర్గాదేవిగా దర్శనమిచ్చింది భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని కనులారా తిలకించి పూజలు చేశారు.





దుర్గాదేవి అలంకారంలో గంగామాత



శివకోటిలో అమ్మవారు, రేణుక యల్లమ్మ అమ్మవారు, చాముండేశ్వరి అమ్మవారు, వేదమాత గాయత్రీ దేవి, శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి, శ్రీ శివ బాలయోగి ఆశ్రమంలో పూజలు అందుకున్న అమ్మవార్లు

# మహిషాసుర మర్దిని రూపంలో కటాక్షించిన అమ్మవారు



శంకరమఠంలో పూర్ణాహుతి చేస్తున్న పండితులు
జ్ఞాన పీఠంలో హోమం చేస్తున్న పండితులు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 30:** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు సాక్షాత్కరించారు. పాతఊరులోని శ్రీ వాసవి కన్య కన్యకా పరమేశ్వరి సన్నిధానంలో అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు సాక్షాత్కరించారు. శ్రీ శంకర మఠంలో శారదా పరమేశ్వరి రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులు కు దర్శనం ఇచ్చారు. యాగశాలలో వేదపండితులు కలశ పూజ, రుద్రాభిషేకం, గణపతి అథర్వశీర్షం 21 సార్లు,మన్యు సూక్త పారాయణ హోమం హనుమత్ హోమం, పూర్ణాహుతి,మహా మంగళహారతి,ప్రసాదవితరణ సాయంత్రం ఊంజల్ సేవ,రథోత్సవం నిర్వహించారు. హెచ్ఎల్‌సి కాలనీ చాముండేశ్వరి ఆలయంలో మహిషాసుర మర్దినిగా, శివకోటి దేవస్థానంలో శ్రీ లలితా శివకామేశ్వరి దేవి సమేత శ్రీ శివ కామేశ్వర స్వామి. చండీ పారాయణం, సువాసినలచే కుంకుమార్చనలు, శ్రీ మండపంలో మహాలక్ష్మీ దేవి గా దర్శనం ఇచ్చారు. తపోవనం శ్రీ వేద గాయత్రి దేవాలయంలో శ్రీ వేద గాయత్రీ అమ్మవారు శ్రీ వన దుర్గ దేవి అలంకారంతో భక్తులను కరుణించారు. ఉమానగర్.శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయంలో పసుపు కొమ్మల అలంకారం భక్తులకు సాక్షాత్కరించారు. శ్రీ జ్ఞానపీఠంలో ఉదయం విశేష హోమాలు పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. శివ బాలయోగి ఆశ్రమంలో అమ్మవారికి విశేష పూజలు హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం కన్యకాలతో కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు.



పాతఊరిలోని అమ్మవారికి అలంకరణ

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**గుత్తి, సెప్టెంబర్ 30:** జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని గుత్తి మండల సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోనిఊబిచర్ల గ్రామంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన వేరుశనగ పంటను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోశ తడిసిపోయిన పంటలను పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు వి. నిర్మల మాట్లాడుతూ మన జిల్లాలో గత 20 సంవత్సరాల నుండి అతివృష్టి అనావృష్టి కారణంగా రైతులు పూర్తిగా నష్టపోతున్నారని పెట్టిన పెట్టుబడులు రాక అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈరోజు గుత్తి మండలంలోని ఊబిచర్ల గ్రామంలో తడిసిన పంటలను పరిశీలించడం జరిగిందన్నారు గత 20 రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా తేమ ఎక్కువై బూడిద తెవ్వులు వచ్చి పండిన పంట మొత్తం నేలపాలు అయిందన్నారు తొలగించిన వేరుశనగ పంటలు వర్షానికి తడిచిపోయి వేరుశనక్కాయలు నల్లగా బూజుపట్టాయన్నారు తడిసిన పంటను ప్రభుత్వమే ఎనిమిది వేల రూపాయలు కింటా ధరతో కొనుగోలు చేయాలన్నారు గ్రామంలో సుమారుగా 200 ఎకరాలు పైగా చేతికొచ్చిన పంట నీటిలో మునిగి నేలపాలు అయిందన్నారు ఎకరాకు లక్ష రూపాయలు పైగా పెట్టుబడులు పెట్టి విత్తనాలు మందులు కలుపులు కూలీల ఖర్చులతో లక్ష రూపాయల పైగా ఎకరాకు పెట్టుబడి వచ్చిందని రైతులు తెలియజేశారన్నారు తక్షణమే ప్రభుత్వం రెవెన్యూ అధికారులు గ్రామాలలోని నష్టపోయిన పంటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ తోపాటు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పశువులకు మేత కూడా లేకుండా మొత్తం నానిపోయి కుళ్ళిపోయిందన్నారు తక్షణం ప్రభుత్వమే స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రామకృష్ణ మల్లేష్ తో పాటు పలువురు సిపిఎం నాయకులు రైతుల పాల్గొన్నారు



తడిసిపోయిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో
# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

**యాడికి, సెప్టెంబర్ 30 :** శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా యాడికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం, మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, సంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయం, కోనరోడ్డులో ఉన్న చౌడేశ్వరి ఆలయంలో మంగళవారం దుర్గా అష్టమి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశ్యవీధిలో ఉన్న అమ్మవారిశాల లో మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ మహిషా సుర మర్దిని దేవి ఆలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు మంగళవారం ఉదయం నుండే అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాతకాలపుపూజ శ్రీ మహాగణపతి పూజ. దేవి అభిషేకం, రుద్రాభిషేకం. దీక్ష హోమం. దుర్గా హోమం నవగ్రహ జపాలు, సుందరకాండ పారాయణం. శ్రీ వానవి దేవి సహస్ర కుంకుమార్చన, మహా మంగళహారతి, దీర్ఘ ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి కి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో ప్రత్యేక రంగురంగు పూలతో అలంకరించి పదోషకాల పూజ శ్రీ మహిషానుర మర్దిని దేవి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, అమ్మవారు పల్లకి సేవ, వేద పఠణం. విశేష హారతులు, మహా మంగళ హారతి. ప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి చిన్నారులకు కన్యకల పూజా కార్యక్రమాలు నిర్వహించారు మట్టితో చేసిన దున్నపోతు విగ్రహము కు అమ్మవారికి బలి ఇచ్చారు. అయితే భక్తులు భారీ సంఖ్యలోచేరి అమ్మవారిని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.



శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణతో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు



ఆలయంలో భక్తిగీతాలు ఆలపిస్తున్న మహిళలు



కోలాటం ఆడుతున్న చిన్నారులు



సమావేవంలో మాట్లాడుతున్న ఎంపీపీ కేశన్న

# ప్రజా ప్రతినిధులను గౌరవించాలి

ఎంపీపీ కేశన్న..

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 30 :** ప్రజా ప్రతినిధులను గౌరవించడం తెలుసుకోవాలని,సర్పంచ్‌పై ఎమ్మెల్యే చేసిన అసభ్య పదజాలం తగదని వైసీపీ ఎంపీపీ కేశన్న అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే మల్కాపురం గ్రామ పర్యటనలో ఆ గ్రామ సర్పంచ్ పై అసభ్య పదజాలంతో ప్రజా ప్రతినిధులు అయినటువంటి సర్పంచును ఆ గౌరవ పరుస్తూ మాట్లాడారని ఇది ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి తగదని అన్నారు.ఆయన కూడా ఒక ప్రజా ప్రతినిధి కాబట్టి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులను గౌరవించాలని అన్నారు.గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అభివృద్ధి చేశారు.మీరు ఏమి అభివృద్ధి చేశారో చూపించి మమ్మల్ని అభివృద్ధి చేయలేదని విమర్శించవచ్చు అని అన్నారు.గత మా వైసిపి ప్రభుత్వ హాయంలో సచివాలయంలో రైతు భరోసా కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సిసి రోడ్లుతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని అన్నారు



పాల్గొన్న నాయకులు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**ఆదోని, సెప్టెంబర్ 30:** కళాశాల విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి .నల్లారెడ్డి, అధ్యక్షులు భీమిరెడ్డి కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కానందున ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు అధ్యాపకులకు సిబ్బందికి జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవ వేదిక అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యక్షులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రైవేట్ కళాశాల యజమాన్యానికి మద్దతును తెలియజేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆయా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యానికి విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో వారికి మద్దతుగా రిలే నిరాహార దీకలు, రాస్తారోకోలు, ధర్నాలకు సిద్ధమవుతామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవేదిక నాయకులు



అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలిస్తున్న నేతలు

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**రామకుప్పం, సెప్టెంబర్ 30:**
గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మేజర్ పంచాయతీలోని తిమ్మసముద్రం కాలనీలో 15 లక్షల నిధులతో జరుగుతున్న అండర్ డ్రైనేజీ నిర్మాణాన్ని నేతలతో కలిసి పరిశీలించారు. గ్రామంలో పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనకు అనేక పథకాలు ప్రవేశపెట్టి బంగారు కుటుంబాలుగా ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్, చంద్రశేఖర్ రెడ్డి, బాలరాజు, సుబ్రి, మురళీమోహన్, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



విశేష అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు

# శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**రామకుప్పం, సెప్టెంబర్ 30:**
మండలం కేంద్రంలో వెలసిప కన్యకా పరమేశ్వరి ఆలయంలో శాకాంబరి అలంకారం, ఆనిగానూరులో పంచ లోహాలు కవచాలతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. నవరాత్రుల సందర్భంగా మంగళవారం అమ్మ వాళ్లకు పంచామృత అభిషేకం వివిధ పుష్పాలతో అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు విశేషంగా తరలివచ్చి పిండి నైవేద్యాలతో ద్వీపాలు వెలిగించి మొక్కులు తీచ్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తాదులకు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సమత చేస్తున్న దృశ్యం

## ఆర్.ఎస్.ఎస్ ప్రాథమిక శిక్షావర్గ ముగింపు

**అమరాపురం, సెప్టెంబర్ 30:**
ఆర్.ఎస్.ఎస్. ప్రాథమిక శిక్షా వర్గ ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించినట్లు జిల్లా సేవా ప్రముఖ్ లింగేష్, ఖండ వ్యవస్థ ప్రముఖ నాగభూషణ్, ఖండ సంఘచాలక్ బాలాజీ పేర్కొన్నారు. ఈ శిక్ష వర్గకు సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 37 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా కరాటే, కర్ర సాము, హాసన్, సమత, యోగ, ఆటలు వాటిపై శిక్షణ పొందారు.



దండ విన్యాసాలు చేస్తున్న దృశ్యం.

# గంగామాత ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

**ఆదోని సెప్టెంబర్ 30:**
ఆదోనిలో వెలసిన గంగమ్మ దేవాలయంలో రాత్రి జరిగిన కుంకుమార్చన కార్యక్రమంలో మహిళల పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

# ఓటుహక్కును కాపాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

## ఓట్ల చోరీకి వ్యతిరేకంగా మద్దతు ఇవ్వండి.. రాహుల్‌గాంధీ ఉద్యమానికి మద్దతు ఇవ్వండి.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ విజయవంతం.. కాంగ్రెస్ పార్టీ నేత రెడ్డి సాహెబ్..

**మదనపల్లె, సెప్టెంబరు 30 :**
ఓటుహక్కును కాపాడుకుందాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కుందాం.. అంటూ ఏఐసీసీ జాతీయ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన ఓట్ల చోరికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నేత రెడ్డిసాహేబ్ పిలుపునిచ్చారు. భారతదేశ ఎన్నికల అధికారి, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, రాహుల్‌గాంధీ చేపట్టిన ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతూ మంగళవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం బెంగుళూరు బస్టాండ్ ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట సంతకాల సేకరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు తులసిరెడ్డి హాజరై సంతకాల సేకరణ ప్రారంభించారు. దేశంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఏఐసీసీ, ఏపీపీసీసీ పిలుపుమేరకు మంగళవారం మదనపల్లె టౌన్ బెంగుళూరు బస్టాండు ఇందిరమ్మ సర్కిల్ వద్ద ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజల నుంచి మద్దతు లభించింది. ఈ సందర్భంగా తులసిరెడ్డికి రెడ్డీసాహెబ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్.రెడ్డీసాహెబ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అవమాన పరుస్తోందని ప్రజల ఓటుహక్కును దోచుకుంటోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తున్న వారి ఓట్లను గల్లంతు చేస్తూ లేనివారి ఓట్లను ఓటర్ల జాబితాలోకి ఎక్కించి, దొంగ ఓట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీనిని అరికట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీ చేస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం హర్షణీయమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్న అధికారులు, ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలు మద్దతు తెలిపి భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, బిజెపి అరాచకాలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి అనుసరిస్తున్న ఓటు చోరీతో ప్రజల రాజ్యాంగ హక్కులు కాలరాయ బడుతున్నాయని విమర్శించారు. నిజమైన ఓటర్లు తమ ఓటుహక్కును కోల్పోవడంతో తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛను కోల్పోతున్న దుస్థితి బాధాకరమన్నారు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని తనకు అనుకూలమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుంటోందని చెప్పారు. దీనిని ప్రజలు క్షమించరని, దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వాలకు ఏమాత్రం గౌరవం లేదని ఆరోపించారు. ఈ దేశంలో ప్రతిపౌరుడు రాజ్యాంగం ఇచ్చిన ఓటుహక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికార దాహంతో బిజెపి ప్రభుత్వం ఈసీని



ఓట్ల చోరీకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా సంతకాల సేకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తన చెప్పు చేతుల్లో పెట్టుకొని ఓటరు జాబితాలో అక్రమాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కానీ, మోడీ పాలనలో ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. ఇది క్షమించరాని నేరమన్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీ క్షమించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత ఎంపీ రాహుల్‌గాంధీ నాయకత్వంలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిత్యం కొనసాగిస్తూ ఉన్నామన్నారు. ఓటుహక్కు కోల్పోయిన ప్రతి ఒక్కరికి దానిని తిరిగి అందించేంత వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశంలో ఓటర్ల జాబితాలో స్పష్టమైన ఫోటోలతో ఓటరు వివరాలు ఉండాలని తెలిపారు. ఎన్నికల ముందు ఓటరు జాబితాలో చేసే మార్పులు చేర్పులకు సంబంధించిన పూర్తి వివరాలను బహిరంగంగా ఉంచాలన్నారు. తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఫిర్యాదు వ్యవస్థ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్కే.బాషా, సీనియర్ నాయకురాలు మీనా కుమారి, నిమ్మనపల్లె పార్టీ అధ్యక్షులు ముబారక్, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ పీర్, నాగరాజు, పాలేటి, రాజశేఖర్ నాయక్, భాను, సోమశేఖర్, కరామత్ బాషా, శరత్, రవి, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం

## అమృత లింగేశ్వర ఆలయంలో నవరాత్రుల శోభ

**ఎల్ఎన్ పేట, సెప్టెంబర్ 30:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా దేవి అవతారంలో మంగళ వారం భక్తులకు దర్శనమిచ్చారు.లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని అమృత లింగేశ్వర స్వామి ఆలయ యందు దుర్గా దేవీ అవతారం లో భక్తులు దర్శించుకున్నారు.మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు బికారీ పండా, బలరాం పండా, సుభాష్ పండా ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.విఘ్నరాజ భక్త భజన బృందం సభ్యులు భక్తి భావాలు కలిగిన గీతాలాపన చేశారు. సాయంత్రం అమ్మవారికి హారతి కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.ఆలయం ను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అలాగే బసవరాజు పేట చెవిటమ్మ తల్లి ఆలయ ఆవరణలో దుర్గా దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు జగన్నాథ పత్రి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.



విద్యుత్ దీపాల వెలుగులోప ఆలయం



అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

# హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

## ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు ..

**ఎల్ఎన్ పేట, సెప్టెంబర్ 30:**
లక్ష్మీనర్సుపేట గ్రామంలో జగన్నాథ స్వామి ఆలయం ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్.ఎస్.ఎస్) వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయ్ దివస్ ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.గ్రామంలో దేశ భక్తి చాటే పాటలు నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సమావేశం లో ఉత్తరాంధ్ర విభాగ్ ప్రముఖ్ కె.సత్యం మాట్లాడుతూ భారత దేశం ఎంతో పవిత్రమైనదని ఆయన తెలిపారు.అలాంటి దేశం, హిందూ ధర్మం పరిరక్షణ కోసం అంకితభావం తో పాటు పడాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్ లయన్.డా.ఎం.కె.మిశ్రో సమరసాత సేవా జిల్లా ప్రముఖ్ బి.దుర్గాప్రసాద్,లక్ష్మీ నర్సు పేట సత్య సాయి ట్రస్ట్ ఫౌండర్ ఎం.షణ్ముఖరావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వాన.సోమేశ్వరరావు సమరసాత సేవా మండల ప్రముఖ్ ఉమామహేశ్వరరావు సంఘ్ సేవకులు డిల్లీశ్వరరావు, మహంతి రవి కుమార్, వాన వెంకట రమణ,యడ్ల.రాంప్రసాద్, రవీంద్ర పాణి గ్రాహి,తిరుపతి పాణిగ్రాహి, కోనారి మనోజుకుమార్ యాదవ్, వూణ్న.పకీర్,సవరరాజు, రామ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




పథసంచలన్ నిర్వహిస్తున్న దృశ్యం



విజయ్ దివస్ ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం



తోవి శంకరప్ప చారి రచించిన పుస్తకాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

# రెండు పుస్తకాలు ఆవిష్కరణ

**ఆదోని సెప్టెంబర్ 30:**
ఆదోని బంగారు బజారులోని శ్రీ మహా కాళికాదేవి దేవాలయంలో తోవి శంకరప్ప చారి రచించిన రెండు పుస్తకాలు ఆవిష్కరించారు. మహనీయుల చరిత్రలో ఆధ్యాత్మిక ప్రబోధలు పుస్తకాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం చైర్మన్ అయ్యన్న ఆచారి ఆవిష్కరించారు. గాయత్రీ దేవి వేదాంతము విజ్ఞానము మరియు తత్తము అన్న కనడ పుస్తకాన్ని శివ రుద్రాచారి ఆవిష్కరించారు. కే. గోపాలచారి ఒక పుస్తకానికి సమీక్షకులుగా, మరో పుస్తకానికి ఆంధ్ర ఉపన్యాసకులు డాక్టర్ జి.నల్లారెడ్డి సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నల్లారెడ్డి మాట్లాడుతూ శంకరప్ప చారి చిన్నతనం నుండి తల్లిదండ్రుల ద్వారా ఆధ్యాత్మిక గుణాలను పుణికిపుచ్చుకున్నారన్నారు. క్రమేనా ఉన్నత చదువులు చదివి ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుని విశ్రాంతి జీవితం గడుపుతున్న తరుణంలో వారు ఎన్నో వేదాలు ఉపనిషత్తులు



పురాణాలు పఠిస్తూ ఆ గ్రంథాల్లోని సారాంశాలను సమాజానికి అందజేయాలనే ఉద్దేశంతో శంకర విజయం, చిరసంగి కాళికాదేవి పురాణం, సంధ్యావందనం, భాష్యం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆధ్యాత్మిక జ్ఞానం, కాలజ్ఞానం, పెద్ద హెూతూరు చీరప్ప తాత చరిత్ర, మౌనేశ్వర చరితమృతం మొదలైన పుస్తకాలు ఎన్నో రచించి సమాజంలో భక్తి భావాలను పెంచి ఆధ్యాత్మిక విలువలను పెంపొందింపజేస్తున్నారన్నారు. పురుషోర్థాలయంతో ప్రతి ఒక్కరూ వెలగాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా ఉందని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మునిస్వామి ,సిద్ధరామయ్య, గుడి పూజారులు పాల్గొన్నారు.



తోవి శంకరప్ప వారిని సన్మానించిన దృశ్యం




మాట్లాడుతున్న విభాగ్ అధికారి సీ.కే. వివాహనంద్

## ముగిసిన ఆర్ఎస్ఎస్ శిక్షా వర్గ

**అమరాపురం, సెప్టెంబర్ 30:**
సమాజంలో ప్రతి ఒక్కరు దేశం కోసం రక్షణగా నిలవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ ప్రతినిధులు వివేకానంద్, లింగేష్, నాగభూషణ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక శ్రీ సరస్వతి విద్యామందిరంలో రాష్ట్రీయ సాయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల స్వయం సేవకులకు వారం రోజుల శిక్షా వర్గ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనం వెయ్యి సంవత్సరాల పాటు బ్రిటిష్, ముస్లిం పాలనలో అణగారి పోయామన్నారు. వారు మనకు వారి మతాలను అంటగట్టడానికి ప్రయత్నం చేశారని, అయితే భారతదేశంలో హిందువులుగా ఉన్న మనం మన మతాన్ని రక్షించుకోవాలన్నారు. స్వామి

# దేశం కోసం రక్షణగా నిలవాలి

వివేకానంద, రామకృష్ణ పరమహంస, రాజా రామ్ మోహన్ రాయ్ తదితరులు హిందూ రక్షణ కోసం సంస్థలను స్థాపించి రక్షణ ఇచ్చారన్నారు. మనం కూడా దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలి, వ్యక్తిత్వానికి తావు ఇవ్వకుండా సామాజిక సమాజం కోసం పనిచేయాలని వారు కోరారు. శిక్షణలో పొందిన అంశాలను తప్పక నిత్యం నిత్యజీవితంలో అమలు చేయాలన్నారు. అదేవిధంగా సమాజానికి ఉపయోగపడే వాటిని ఇతరులకు పంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వయం సేవకులు ,ప్రజలు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఎస్ శిక్షా వర్గ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న స్వయం సేవకులు

# సన్నీ సంస్కారీ తులసికి కాంతారా పోటీకాదు

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు.
జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్‌ల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.



# మహాకాళిలో అక్షయ్




దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

# హాలీవుడ్ ప్రమాణాలకు తగ్గట్లుగా ఓజి - చిరంజీవి



పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను మెగా కుటుంబమంతా కలిసి వీక్షించింది. సినిమా చూసిన అనంతరం అగ్ర కథానాయకుడు చిరంజీవి ఈ సినిమాపై పూర్తి రివ్యూ ఇచ్చారు. తన అభిమానులకు కావాల్సిన వినోదాల విందును పవన్ ఈ సినిమాతో ఇచ్చారని తెలిపారు. కుటుంబంతో పాటు, 'ఓజీ' మూవీ యూనిట్‌తో కలిసి థియేటర్‌లో దిగిన ఫొటోలను చిరంజీవి పంచుకున్నారు. నా కుటుంబంతో కలిసి ఓజీ చూశాను. చిత్రంలోని ప్రతి అంశాన్ని పూర్తిగా ఆస్వాదించాను. హాలీవుడ్ ప్రమాణాలకు తగినట్లు ఈ సినిమాను అద్భుతంగా నిర్మించారు. అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్ చిత్రమిది. భావోద్వేగాలకు లోటులేకుండా రూపొందించారు. ప్రారంభ సన్నివేశం నుంచి క్లైమాక్స్ వరకూ ప్రతి సన్నివేశాన్ని దర్శకుడు సుజీత్ అసాధారణరీతిలో రూపొందించాడు. పవన్ కల్యాణ్‌ను తెరపై ఇలా చూడడం చాలా గర్వంగా అనిపించింది. తన ప్రత్యేక ఆకర్షణతో సినిమాను నిలబెట్టాడు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న అభిమానులకు 'ఓజీ'తో సరైన విందు ఇచ్చాడు. తమన్ ఈ చిత్రానికి ఆత్మతో సమానం. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్రబృందానికి నా అభినందనలని చిరు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన నాడు కూడా చిరంజీవి పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్‌ను అందరూ 'ఓజాస్ గంభీర'గా సెలబ్రేట్ చేసుకుంటుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమన్ సంగీతం అద్భుతంగా ఉందని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ది రాజాసాబ్‌పై పెరుగుతున్న అంచనాలు




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

# నన్ను బలిపశువును జేశారు



దుర్గమ్మ సన్నిధిలో నటి హేమ వలపోత
చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ కన్నీరు పెట్టుకున్నారు టాలీవుడ్ సీనియర్ నటి హేమ.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న ఆమె.. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆలయంలో కన్నీరు పెట్టుకున్నారు..ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తానని తెలిపిన ఆమె.. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది.. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలపనిందలు దుర్గమ్మ తుడిచిపెట్టిందన్నారు.. ఇక, నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. అయితే, నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసిందన్నారు.. కానీ, దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చిందన్నారు.. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేను మర్చిపోలేను.. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.. ఈరోజు నేను గుడిలో ఉండి చెప్తున్నాను.. నేను ఈ తప్పు చేయలేదు అని మరోసారి స్పష్టం చేశారు సినీ నటి హేమ.. కాగా, కొన్ని నెలల క్రితం రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించడం అప్పట్లో టాలీవుడ్ లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందంటూ పేర్కొన్న పోలీసులు.. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి హేమను అరెస్ట్ చేశారు బెంగళూరు పోలీసులు.. ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధించడంతో ఆమెకు ఊరట దక్కినట్టు అయిన విషయం విదితమే..



90s Actriss...

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.